# కరాటే శిక్షణ.. ఆత్మ రక్షణ



తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 01 డిసెంబర్ 2024 | పేజీలు-20

# బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న అబద్దాలను తిప్పికొట్టాలి



- కష్టపడిన అవకాశం
- పార్టీ కేడర్‌కు పీసీసీ చీఫ్ కీలక సూచన
- కష్టపడిన నాయకులకు పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుంది
- రానున్న రోజుల్లో పార్టీలోని నేతలకు అన్ని రకాల పదవులల్లో అవకాశం కల్పిస్తాం
- అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని నాశనం చేసిన చరిత్ర బీఆర్ఎస్ వాళ్ళది
- బీఆర్ఎస్ నేతలు రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారు

హైదరాబాద్

పార్టీలోని కింద స్థాయి నాయకుల కష్టంతోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు (టీపీసీసీ) మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కష్టపడిన నాయకులకు పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీలోని నేతలకు అన్ని రకాల పదవులల్లో అవకాశం కల్పిస్తామన్నారు. శనివారం గాంధీభవన్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇష్టం వచ్చినట్లు దోచుకున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై ఆయన మండిపడ్డారు. అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని నాశనం చేసిన చరిత్ర బీఆర్ఎస్ వాళ్ళదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని రకాల హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని మంచి పనులు చేసిన.. బీఆర్ఎస్ నేతలు మనపై అబద్దాలు ప్రచారం చేస్తూ రాజకీయంగా పబ్బం గడుపుకొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను - మిగతా3లో



# నూతన కానిస్టేబుళ్లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంకిత భావంతో పనిచేయాలి

**స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా ఇవ్వాలి. విధులను నిజాయితీతో నిర్వర్తించాలి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్.,**

**నూతన కానిస్టేబుళ్లకు ఉన్నతాధికారుల నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందుతాయి**

**నాగోల్ లోని పిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నూతన కానిస్టేబుల్ లకు సిపి గారి దిశానిర్దేశం**

నాగోల్, హైదరాబాద్ నవంబబర్ 30, (ప్రజాజ్యోతి)

విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కోని ప్రజలకు సేవలు అందించాలని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపీఎస్ గారు ఈ రోజు నుండి కొత్తగా విధుల్లో చేరనున్న - మిగతా2లో

# రైతన్న చరిత్ర తిరగ రాసేది రేవంత్ రెడ్డే

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**పాలమూరు గడ్డన రైతు పండగకు ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో భారీగా రైతుల తరలింపు**

**ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలతో తరలి వెళ్లిన నియోజకవర్గ రైతులు, పార్టీ శ్రేణులు**

నందిగామ, నవంబర్ 30(ప్రజాజ్యోతి):

ఒక్క ఏడాదిలో 54 వేల కోట్ల రూపాయలతో రైతుల జీవితాల్లో పండగ తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, పాలమూరులో జరిగే రైతు పండుగ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్న చరిత్రను తిరగరాయడం ఖాయమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పాలమూరు రైతు పండుగ సందర్భంగా ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు వస్తున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ శ్రేణులు పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ - మిగతా2లో



# ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

3

# నూతన కానిస్టేబుళ్లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంకిత భావంతో పనిచేయాలి

-మొదటిపేజీ తరువాయి

కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం చేశారు. రాచకొండ నుండి 265 సివిల్ 466 ఏఆర్ కలిపి మొత్తం 731 మంది సెలెక్ట్ అయి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు కమీషనరేట్ లోని వివిధ స్టేషన్లకు కేటాయించబడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేయడం అనేది ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవ చేసే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. పోలీసుశాఖ మిగిలిన ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే ఎంతో భిన్నమైనదని, ఎన్నో సవాల్లతో కూడుకున్నదని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీసు ఉద్యోగ బాధ్యతల్లో చేరిన మరుక్షణం నుండే ఎన్నో సవాల్లను ఎదుర్కొంటాడని శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనుక్షణం పాటుపడతాడని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఏ హోదాలో ఉద్యోగంలో చేరినప్పటికీ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పరిరక్షణలో సమాన ప్రాధాన్యత మరియు బాధ్యత కలిగి ఉంటారని అన్నారు. నూతన కానిస్టేబుళ్లకు ఉన్నతాధికారుల నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందుతాయని, వారి సూచనలకు ఆదేశాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. నూతన కానిస్టేబుళ్లు అందరికీ వారి వారి శక్తి సామర్థ్యాలకు, విభిన్న నైపుణ్యాలకు తగినట్టుగా అవకాశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ క్రైమ్ వంటి సాంకేతికపరమైన నేరాల నేపథ్యంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారిని అటువంటి చదువులు చదివిన వారికి సైబర్ క్రైమ్, ఐటి సెల్ వంటి విభాగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. నేర నియంత్రణలో శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అత్యున్నత స్థాయిలో రాచకొండ పోలీసులు వినియోగిస్తు న్నారని,అందుకుఅనుగుణంగా ప్రతి ఒక్కరు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని , విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్య మివ్వాలన్నారు.పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు,అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ ఉద్యోగంతోనేఆగిపోకుండా ఆసక్తి ఉన్నవారు మరింత మంచి ఉద్యోగాల కోసం ఉన్నత హోదా కోసం శ్రద్ధగా తమ విశ్రాంతి సమయాన్ని వాడుకొని చదువుకోవాలని మరింత మంచి ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో,మల్కాజ్గిరి డిసిపి పద్మజ ఐపీఎస్, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర ఐపిఎస్, మహేశ్వరం డిసిపి సునీత, డిసిపి క్రైమ్స్, అరవింద్ బాబు,ఎస్ఓటి డిసిపి రమణారెడ్డి,ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు,ఉమెన్ సేఫ్టీ డిసిపి ఉషా విశ్వనాథ్, ట్రాఫిక్ డిసిపి,1 మనోహర్, డీసీపీ ఎస్ఓటి 2 మురళీధర్, అడిషనల్ డిసిపి సీ.ఎస్. డబ్ల్యూ వెంకట్ రెడ్డి, అడిషనల్ డిసిపి శ్యాం సుందర్, ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య, హెడ్ క్వార్టర్ ఏసీపీలు ఇమాన్యుల్,సురేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న అబద్ధాలను తిప్పికొట్టాలి

-మొదటిపేజీ తరువాయి

పెద్ద ఎత్తున ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయాల్సిన ఆవసరం ఉందన్నారు. మనం చేసిన పనులను మనం చెప్పుకోకపోతే వెనుకబడిపోతామని పార్టీ కేడర్‌కు ఆయన కీలక సూచన చేశారు.

**పార్టీ శ్రేణులకు పిలుపు..**

బీఆర్ఎస్, బీజేపీలు మనపై చేస్తున్న అబద్దాలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ పిలుపు నిచ్చారు. 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిదని తెలిపారు. అలాగే 10 ఏళ్లలో చేయ లేని పనులు 10 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిందని గుర్తు చేశారు. బీజేపీ మత తత్వ ప్రచారంతో లబ్ది పొందుతుందని ఆరోపించారు.

**రాహుల్‌ని ప్రధాని చేయాలి..**

అయితే బీజేపీ మతతత్వ ప్రచారాన్ని మోడీ అబద్దాలను సైతం తిప్పికొట్టాల్సిన ఆవశ్యకత మనపై ఉందని ఈ సందర్భంగా పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని దేశానికి ప్రధానిగా చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. దేశాన్ని ఒక్కతాటిపైకి తెచ్చి అభివృద్ధి చేసే లక్ష్యంతో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

**సర్వే ఎంత అవసరమో..**

కులగణన సర్వే ఎంత అవసరమో ఆయన వివరించారన్నారు. అదే ప్రస్తుతం తెలంగాణలో అమలు జరుగుతుందని వివరించారు. రాహుల్ గాంధీ స్వాతిముత్యం అంత మంచి వాడని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు. ఆయన అన్ని రకాల మంచి పనులు చేస్తున్నారని తెలిపారు. నాగార్జున సాగర్‌లో వారం రోజుల పాటు ఆదివాసీ క్యాంపు నిర్వహించనున్నామని ఆయన స్పష్టం చేశారు.

## బీభత్సం సృష్టిస్తున్న ఫెంచల్

-మొదటిపేజీ తరువాయి

ఏడు విమానాలతో పాటు తిరుపతి నుంచి హైదరాబాద్ విమానాలను రద్దు చేశారు. ఇక చెన్నై నుంచి హైదరాబాద్ రావాల్సిన మూడు విమానాలను రద్దు చేస్తూ ఎయిర్ లైన్స్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. ముంబయి, ఢిల్లీ నుంచి చెన్నైకి బయలుదేరాల్సిన విమానాలను దారి మళ్లించారు. చెన్నై–విశాఖపట్నం–చెన్నై, తిరుపతి–విశాఖపట్నం, తిరుపతి మధ్య సర్వీసులు నిలిచిపోయాయి. ఫెంగల్ తుఫాను ప్రభావంతో రాజధాని చెన్నైలో భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులు పూర్తిగా నీటమునిగాయి. బలమైన ఈదురుగాలులతో కురుస్తున్న భారీ వర్షాలకు విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో సాయంత్రం 7 గంటల వరకూ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఇండిగో సహా పలు విమాన సంస్థలు తమ సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించాయి. సర్వీసుల రద్దుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంచల్ తుఫాను కారణంగా తమిళనాడులోని ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో 9 జిల్లాల పాఠశాలలు, కళాశాలలకు ఇవాళ సెలవు ప్రకటించారు. ఆదివారం సాధారణంగా సెలవు. 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించిన అక్కడ ప్రభుత్వం.. పరిస్థితి అలాగే ఉంటే సోమవారం కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉంది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు, మైలాడుతురై, కడలూరు, విల్లుపురం, కళ్లకురిచ్చి, రాణిపేటైలో నిరంతర వర్షాల కారణంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. అలాగే తంజావూరు జిల్లాలో కుంభకోణం, తిరువిడైమరుదూర్ తాలూకాలలో కురుస్తున్న వర్షాల కారణంగా పాఠశాలలకు మాత్రమే సెలవు ప్రకటించారు.అయితే తుఫాను కారణంగా పాఠశాల, కళాశాలలకు మరిన్ని సెలవులు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. దీనిపై ఆ రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో చర్చలు జరుపుతోంది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి వెళ్లే విమాన సర్వీసులను సైతం రద్దు చేశారు.నైరుతి బంగాళాఖాతంలో తుఫాను "ఫెంజాల్" గత 6 గంటల్లో గంటకు 07 కి.మీ వేగంతో ఉత్తర–వాయువ్య దిశగా కదులుతోంది.

## రైతన్న చరిత్ర తిరగ రాసేది రేవంత్ రెడ్డే



-మొదటిపేజీ తరువాయి

వాహనాలు వందలాదిగా శంకర్ ఆధ్వర్యంలో పాలమూరుకు తరలి వెళ్లారు. ఆటపాటలతో ఆనందాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు స్థానిక మార్కెట్ యార్డు నుండి తరలి వెళ్తున్న సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. ఒక ఏడాదిలో 54 వేల కోట్ల రూపాయలు వ్యవసాయం కోసం రైతుల సంక్షేమం కోసం కేటాయించామంటే రైతులు మాపై పెట్టుకున్న నమ్మకమని స్పష్టం చేశారు. ఇక ఈ సంతోష సమయంలో అన్నదాతలతో కలిసి, రైతు పండుగలో పాలు పంచుకోవడానికి ఉమ్మడి పాలమూరుకు వస్తున్నానని ఎమ్మెల్యే శంకర్ తెలియజేశారు. తరతరాలుగా.. ఈ వెనుకబడ్డ పాలమూరు జిల్లా అంటే.. చిన్న చూపు.. గత బీఆర్ఎస్ పాలకులకు ఓట్లు కావాలి.. సీట్లు కావాలి.. కానీ అభివృద్ధి మాత్రం వాళ్ల ప్రాంతాలలోనే జరగాలి అన్నట్లుగా ఉమ్మడి పాలమూరు జిల్లా పరిస్థితి మిగిలిపోయింది అన్నారు. పక్కనే కృష్ణ.. తుంగభద్ర నదులు ప్రవహిస్తున్న సాగునీటికి తాగునీటికి నోచుకోలేని పరిస్థితులు వెంటాడే కరువు కాటకాలనుంచి బయటపడేందుకు వలసల బాట పట్టారన్నారు. కన్నీటి గోసతో సాగుతున్న బతుకులను బాగు చేస్తామంటూ ప్రగల్భాలు పలికి ప్రపంచ బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చి.. ఈ ప్రాంతాన్ని కాక వారి సొంత ప్రాంతాలను అభివృద్ధి చేసుకున్న వారు కొందరైతే.. మరి కొంతమంది తప్పని పరిస్థితులలో కొంత అభివృద్ధి చేశారే తప్ప.. దక్షిణ తెలంగాణలో కరువు తీర్చలేదు.. వలసలు ఆపలేదనీ విచారం వ్యక్తం చేశారు. ఏ నాయకుడు ముఖ్యమంత్రి అయితే తమ కష్టాలు తీరుతాయని ఎదురుచూసిన పాలమూరు ప్రజలకు ఎప్పుడు అడియాసలే మిగిలాయనీ కానీ పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పాలమూరు జిల్లాలోని రైతు పండగ జరుగుతుండడం గొప్ప శుభ పరిణామం ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ ప్రాంత కష్టాలు తెలిసినవాడు, ఈ ప్రాంత బిడ్డ ముఖ్యమంత్రి అయితే.. ఉమ్మడి పాలమూరు జిల్లా కష్టాలు తీరుతాయని నమ్మి.. కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికలలో ఈ జిల్లా ప్రజలు అండగా నిలిచారన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 స్థానాలలో ఏకంగా 12స్థానాలను గెలిపించి ఇచ్చారన్నారు. ఇప్పటికే పలు సందర్భాలలో ఉమ్మడి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించిన, పెండింగ్ ప్రాజెక్టులు.. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తికి సంబంధించి చర్చలు జరిగాయని ఆచరణ దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు గడ్డన జరుగుతున్న రైతు పండగ కార్యక్రమానికి హాజరవుతుండడంతో.. ఈసారి స్పష్టమైన హామీలు ఇచ్చి వాటిని పూర్తి చేస్తారని ఉమ్మడి పాలమూరు జిల్లా రైతాంగం.. జనం ఆశిస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టును గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందని అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టును మూడేండ్ల పూర్తిచేసి కృష్ణమ్మ జలాలతో ఈ ప్రాంత రైతుల పాదాలు కడుగుతామని పదేపదే చెబుతూ వచ్చారని కారణాలు ఏవైనా 8 ఏండ్లు దాటిన పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు వల్ల పాలమూరు జిల్లాకు ఒరిగింది ఏమీ లేదని శంకర్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల అధ్యక్షులు పార్టీ నాయకులు మహిళా రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

జగదేవపూర్ నవంబర్ 30(ప్రజాజ్యోతి)

సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలంటూ ఎస్ఎస్ ఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు దయానంద్, ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిరసన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల వనరుల కేంద్రం వద్ద సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులతో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 22 వేలమంది సమగ్ర శిక్ష అభియాన్ లో విధులు నిర్వర్తించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా తీవ్ర ఇబ్బందులకు గురికావడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న నేటికీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోతే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆమరణ నిరాహార దీక్షకు సైతం వెనుకాడేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు గోవర్ధన్, నర్సింలు, రమాదేవి, కవిత, పోచమ్మ, స్వప్న పలువురు పాల్గొన్నారు.




# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.

**-బిడిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు**

రాయపూర్ జనవరి 30 ప్రజా జ్యోతి

గజ్వేల్ మండలం బేజుగామ గ్రామంలో శనివారం దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపట్టిన నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచోద్యమాన్ని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు నిర్వహించారు, ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అన్నారు, భారత రాజ్యాంగం ద్వారానే అన్ని కుల వర్గాలకి రాజకీయ రంగంలో ఆమోదించారన్నారు. తెలంగాణ రెండవ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ముఖ్యంగా రేవంత్ రెడ్డి గారు 6 గ్యారంటీ తుంగలో తొక్కేసిందన్నారు, అణగారిన వర్గాల బహుజన పిల్లలు ఎస్సీ,బీసీ హాస్టల్ చదువుతున్న విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే ఇబ్బందులకు గురవు తుందన్నారు, చనిపోయిన విద్యార్థుల మరణాన్ని పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలన్నారు, తెలంగాణ గురుకుల హాస్టల్స్ లో ఉండాల్సిన వసతులు కనీసం లేవన్నారు, మీ ప్రభుత్వం ఏర్పాటు ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ద్వారా అయినా ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని దళిత బహుజన ఫ్రంట్ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.



## 30 అడుగుల భారీ శివలింగం వేసిన రామకోటి రామరాజు సన్మానించిన

- **మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,**
- **మున్సిపల్ చైర్మన్ రాజమౌళి**
- **రామకోటి రామరాజు భక్తి కళానైపుణ్య అమోఘం**

రాయపోల్ జనవరి 30 ప్రజా జ్యోతి

కార్తీకమాసం చివరిరోజు సందర్భంగా రామాలయంలో వాసవి యూత్ ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 30 అడుగుల భారీ శివ లింగాన్ని అత్య అద్భుతంగా చిత్రించిన శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజును మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి దేవాలయంలో శాలువాకప్పి ఘనంగా సన్మానించి అనంతరం 30 అడుగుల శివలింగాన్ని తిలకించి రామకోటి రామరాజు కళా నైపుణ్యం అమోఘం అని కొనియాడారు. ఆధ్యాత్మిక కళ అనేది అందరికీ రాదని, వచ్చిన కూడ ఈ విధంగా కళ రూపకంగా సేవా చేసుకోవడం అయన భక్తికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్య గారి శేఖర్, గోలి సంతోష్, గంగిశెట్టి వెంకటేశం వాసవి సభ్యులు పాల్గొన్నారు.



# వెల్మకన్న బాల వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**- ఆలయం వద్ద అన్నదాన వితరణ**

కొడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్30

మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ బాల వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టురాముల శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం ,చందన అలంకరణ ,హారతి ,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదన అందజేశారు. గ్రామం తో పాటు పరిసర గ్రామాల భజన భక్తులు ఆలయంలో భజనలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని అన్నదానం చేస్తే సకలం శుభం కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్వి సోషల్ మీడియా నాయకుల ముందస్తు అరెస్ట్



జడ్చర్ల నవంబర్ 30 (ప్రజా జ్యోతి)

మహబూబ్ నగర్ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న రైతు విజయోత్సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న నేపథ్యంలో జడ్చర్ల మీదుగా రోడ్డు మార్గాన పలువురు మంత్రులు వెళ్లనున్న నేపథ్యంలో జడ్చర్ల పట్టణంలో బిఆర్ఎస్వి, సోషల్ మీడియా నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. జిల్లాలో గురుకుల పాఠశాలల్లో భోజనం వికటించి పలువు విద్యార్థులు అవస్థకు గురవడంతో పాటు పలు విద్యా స్థలపై నిలదీసేందుకు వారిని అడ్డుకునే అవకాశం ఉందని వారిని ముందస్తు చేసినట్లు పోలీసులు తెలిపారు సందర్భంగా అభ్యర్థి నాయకులు మాట్లాడుతూ . విద్యార్థి నాయకులను సోషల్ మీడియా నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి మా ఉద్యమాన్ని అడ్డుకోలేరని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రికి సొంత జిల్లాలోనే విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయి అస్వస్థకు గురవడం సిగ్గుచేటని విద్యార్థుల పెండింగ్ బిల్లులను విద్యాలయాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్వి నాయకులు మహమూద్ తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

జహీరాబాద్, నవంబర్ 30( ప్రజా జ్యోతి న్యూస్ )

మండల కేంద్రంలోని బర్దిపూర్ రైతు వేదికలో మహబూబ్‌నగర్ జిల్లాలో నవంబర్ 28 నుండి 30వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు భాగంగా రైతు పండగను శనివారము తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు మంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బర్దిపూర్ రైతు వేదికలో వీక్షించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ పాల్గొనడం జరిగింది. వ్యవసాయం, ఉద్యానవన పశు సంవర్ధక మరియు మత్స్య పరిశ్రమలలో ఆవిష్కరణలపై శిక్షణలు మరియు వర్క్‌షాప్‌లు మరియు వ్యవసాయ యాంత్రీకరణ వంటి ప్రభుత్వ పథకాలు, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు, పురుగుమందులు లేని సాగులు మొదలై నవి. మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, విజయ గాథల గురించి వీడియోలు. పచ్చిరొట్ట ఎరువు, మట్టి నమూనాల సేకరణ, విత్తన శుద్ధి, కలుపు నిర్వహణ, జీరో టిల్లేజ్ మొక్కజొన్న, వరి ఎండు ప్రత్యక్ష విత్తనాలు, వరి, మొక్కజొన్న, పత్తి మరియు వేరుశనగపై ప్లానర్ రక్షణ, గడ్డిని కాల్చడం, రైతు విజయ గాథలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, వినోద్, మరియు ఉద్యానవన శాఖ అధికారులు సునీత పండరి పశు సంవర్ధన శాఖ హర్షవర్ధన్ ఏ ఈ ఓ లు మరియు ప్రజా ప్రతినిధులు నాయకులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కూరలు (భోజనం) బాగుంటున్నాయా..!

- ఆదర్శ హాస్టల్ ను సందర్శించిన అధికారుల బృందం
- నాణ్యమైన సరుకులనే వాడాలి
- ఎంఈఓ మాధవరెడ్డి

జగదేవపూర్ నవంబర్ 30(ప్రజాజ్యోతి)

నాణ్యమైన భోజనం పెడుతున్నారా ..కూరలు మంచిగున్నాయా ..హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా.. అంటూ మండల అధికారుల బృందం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. శనివారం మండల కేంద్రమైన జగదేవపూర్ లో ఆదర్శ హాస్టల్ను సందర్శించారు. ముందుగా హాస్టల్లో పిల్లలకు వాడుతున్న నిత్యవసర సరుకులను, బియ్యమును పరిశీలించారు. అలాగే హాస్టల్ పరిసరాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాధవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టాలని సూచించారు. కల్తీ లేకుండా క్వాలిటీ సరుకులనే వాడాలని లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. కూరగాయలను నిల్వ ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అలాగే



విద్యార్థులు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థులు ఇబ్బందులు పడితే మండల అధికారుల బృందానికి సమాచారం అందించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి అధికారుల బృందం భోజనం చేశారు. భోజనం బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఖాజా మొయినుద్దీన్, సత్య ప్రకాష్, రవి, జితేందర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరాటే శిక్షణ.. ఆత్మ రక్షణ

- ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమైన కరాటే తరగతులు
- మూడు నెలల పాటు శిక్షణ
- ఉత్సాహంగా పాల్గొంటున్న బాలికలు

జగదేవపూర్ నవంబర్ 30(ప్రజాజ్యోతి)

సమాజంలో మహిళలు, విద్యార్థినిలపై వేధింపులు జరుగుతుందన్నాయి. వీటికి అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. తామకు తాము రక్షించుకునేలా బాలికలకు బడుల్లో ఆత్మరక్షణ విద్యను అందిస్తుంది. రాష్ట్రీయ మాధ్యమిక శిక్షణ అభియాన్ ద్వారా మూడు నెలల పాటు కరాటే శిక్షణ ఇస్తుంది. పాఠశాలకు ఒక శిక్షకుడిని నియమించడంతో విద్యార్థినిలు కరాటేను చక్కగా నేర్చుకుంటున్నారు. మెలకువలు అందిపుచ్చుకుంటున్నారు. మూడు నెలల పాటు...పాఠశాలలో కరాటే శిక్షణ మూడు నెలల పాటు కోనసాగనున్నాయి. నవంబర్ నుండి జనవరి వరకు కొనసాగుతుంది. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళ్లలో 45 నిమిషాల పాటు విద్యార్థులకు కరాటే నేర్పిస్తారు. బాలికలు కరాటేలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. నెలకు 12 క్లాసులు నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నాయి.

**258 పాఠశాలలు ఎంపిక...**

రాణి ఝాన్సీ లక్ష్మీబాయి అనే స్వీయ రక్షణ పథకం ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టింది. పాఠశాల నుండే ఇచిత తరగతులను మొదలు పెట్టారు. అందులో భాగంగా సిద్దిపేట జిల్లాలో కరాటే శిక్షణకు 258 పాఠశాలలను ఎంపిక చేశారు. అలాగే 59 మంది కరాటే శిక్షకులను నియమించారు. వీరికి ఒక్కొక్కరికి రెండు నుండి ఎనిమిది వరకు పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అప్పగించింది.

**ఆత్మవిశ్వాసం పెరుగుతుంది..నవ్య, విద్యార్థిని**

శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది. ఆత్మ విశ్వాసంతో పాటు ఆత్మ



రక్షణకు తోడ్పడుతుంది. వారానికి మూడుసార్లు శిక్షణ ఇస్తున్నారు. మాలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ప్రభుత్వం కరాటేను నిరంతరం నేర్పించాలి.

**ధైర్యంగా ఉంది...సౌమ్య, విద్యార్థిని**

కరాటే నేర్చుకోవడం వల్ల చాలా ధైర్యంగా అనిపిస్తుంది. శారీరకంగా, దృఢంగా తయారవుతున్నారు. అపాయం ముంచుకోస్తే స్వీయరక్షణ చేసుకోగలను అనే ఆత్మవిశ్వాసం ఏర్పడుతుంది. ఇతరులను రక్షించే స్థాయికి చేరుకోవాలని అనిపిస్తుంది. ప్రభుత్వం కరాటేను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి. విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు..శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, చిన్నకిష్టాపూర్. కరాటే నేర్చుకునేందుకు విద్యార్థినిలు ఆసక్తి చూపుతున్నారు. నిత్యం కరాటే శిక్షణ కొనసాగుతుంది. వారంలో మూడుసార్లు పాఠశాలలో శిక్షకుడు వచ్చి కరాటే శిక్షణ ఇస్తున్నారు. మూడు నెలల పాటు కోనసాగే శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. ప్రత్యేక శ్రద్ద చూపిస్తున్నారు...నరేష్, కరాటే శిక్షకుడు.కరాటే నేర్చుకోవడంపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. తరగతులు లేని సమయంలో శిక్షణ ఇస్తున్నాను. కరాటే రెండు భాగాలు ఉన్నాయి. వాటన్నింటిపై, ఆత్మరక్షణ అంశాలపై శిక్షణ ఇస్తున్నాను.

# హిందూ వాహిని ఆధ్వర్యంలో మండల సమావేశం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర సంపర్క ప్రముక్ కస్తూరి భూమిరెడ్డి

చిన్నకోడూర్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):

మండల అధ్యక్షులు ఐలయ్య ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర సంపర్క ప్రముక్ కస్తూరి భూమి రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు వ్యక్తులు క్రైస్తవం స్వీకరించి దానిని అనుసరిస్తూ కానీ కేవలం ఉద్యోగా రిజర్వేషన్ల కోసం హిందువులుగా చెప్పుకోవడం వలన నిజమైన ఎస్సీ,ఎస్టీ, బీసీ,ఓసి,లకు సంబంధించిన హిందువులుయొక్క రిజర్వేషన్లను కోల్పోతున్నారు, కావున ఎవరైనా క్రైస్తవం మతాన్ని పాటిస్తూ హిందువులు యొక్క రిజర్వేషన్ .యొక్కఫలితాలనుఅనుభవిస్తున్నారు, వారిని చట్ట పరిధిలో శిక్షించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు చట్ట విరుద్ధమని తెలియజేస్తూ ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరిగిన వాటిని చట్టం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు,ఈ మండల సమావేశంలో దిశా .నిర్దేశంచేయడం .జరిగింది .అని అన్నారు, సమావేశ అనంతరం హిందు వాహిని మండల అధ్యక్షులు ఐలయ్య ఆధ్వర్యంలో మండల్ ఆఫీస్ కి వెళ్లి రిజర్వేషన్ విషయంపై మెమరండం అందజేశా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పన్యాల మహేందర్ రెడ్డి,జిల్లా అడ్వకేట్ సహ ప్రముక్ మధుసూదన్ రెడ్డి,మండల నాయకులు ఏ.రాజిరెడ్డి పర్శరాములు, శంకర్ బాబు,రాజశేఖర్ రెడ్డి,సంతోష్ యాదవ్, చంద్రబాబు,సాయికృష్ణ పోచయ్య,రామచంద్రం,లింగం,లక్ష్మణ్,సాయికిరణ్,అరుణ్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు...' మాలల ' సింహగర్జన విజయ వంతం చేయాలి

జహీరాబాద్, నవంబర్ 30( ప్రజా జ్యోతీ న్యూస్ )



ఆదివారం హైదరాబాద్ మహా నగరంలో పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే మాలల సింహగర్జన సభను రాష్ట్రవ్యాప్తంగా మాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలని జహీరాబాద్ మాల మహానాడు డివిజన్ ప్రధాన కార్యదర్శి వడ్డీ ధనరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల సింహగర్జన సభకు రాష్ట్రవ్యాప్తంగా మాలలు కదిలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. హలో మాల చలో హైదరాబాద్ నినాదంతో మాలలు అంతా హైదరాబాద్ కు తరలిరావాలని కోరారు. రాష్ట్రంలో రెండో అతిపెద్ద కుల జనాభా మాలలదేనని, 30లక్షలు మంది మాలలు ఉన్నారన్నారు. మాలల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు మాలలు రాజకీయాలకు అతీతంగా సింహగర్జన సభకు హాజరుకావాలని కోరారు.

# కేజీబీవీ లో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా విద్యాధికారి రాధా కిషన్



మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలలో ఖాళీలు గల అకౌంటెట్ మరియు ఎ.యన్.యమ్. ఉద్యోగల భర్తీకొరకై (మహిళ అభ్యర్థులు మాత్రమే) దరఖాస్తులు ఆహ్వానించనైనదని జిల్లా విద్యాశాఖాధికారి మరియు ఎక్స్ ఆఫీసియో జిల్లా ప్రాజెక్ట్ అధికారి సమగ్ర శిక్ష మెదక్ జిల్లా డా., డి.రాధకిషన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సమగ్ర శిక్ష అధ్వర్యంలో నడపబడుతున్న కె.జి.బి.వి. విద్యాలయాలలో మూడు (03) అకౌంటెట్ మరియు నాలుగు (04) ఎ.యన్.యమ్. పోస్టులు ఖాళీగా ఉన్నట్టు తెలిపారు. ఇట్టి పోస్టులను కాంట్రాక్ట్ పద్దతిలో నియ మించుటకు గాను అర్హతగల మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించనైనదని పేర్కొన్నారు . ఈ పోస్టులకు కావల్సిన విద్యార్హతలు మరియు ఇతర వివరాలకు గాను సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయం మెదక్ జిల్లా యందు సంప్రదిం చగలరని దరఖాస్తులు సమర్పించుటకు చివరి .తేది.07.12.2024 సాయంత్రం 5 గంటల లోగా సమర్పించాలని తెలిపారు.(సంప్రదించవల్సిన ఫోన్. నెం. 8985889663, 7893308762)

# బెల్ట్ షాపులో వాటా ఎంత వైన్ షాప్ లో ఎక్సైజ్ అధికారుల ఆరా...

- కళ్ళకల్ వైన్ షాపులో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు
- వివరణ కోసం మీడియాకు ముఖం చాటేసిన ఎక్సైజ్ ఎస్సై
- తూతూ మంత్రంగా తనిఖీలతో మామూళ్ల వసూళ్లు

మనోహరాబాద్,నవంబర్ 30 ( ప్రజా జ్యోతి)

మండలంలోని బెల్ట్ షాపులలో ఒక్క క్వాటర్ బాటిల్ పై 20 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారు. నర్సాపూర్ ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ తమకు అందిన కాడికి దోచుకొని మాకేమీ తెలియదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కళ్ళు దుకాణ్ మొదలు పెడితే ప్రతి బెల్ట్ షాపు వరకు మనోహరాబాద్ మండలంలో మామూలు తప్పడం లేదని పలువురు వ్యాపారవేత్తలు వాపోతున్నారు. శనివారం కళ్ళకల్ ఓ వైన్ షాప్ లో నర్సాపూర్ ఎక్సైజ్ ఎస్సై తో తన సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా ప్రజా జ్యోతి కి కంటపడ్డారు. దీంతో పలు విషయాలు తెలిపాలని ఎక్సైజ్ ఎస్సై వివరణ కోసం అడగగా మీడియాకు ముఖం చాటేసి టాటా సుమో వాహనంలో వెనుతిరిగి వెళ్లిపోయారు. తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తూ మీడియాకు ఎలాంటి వివరాలు ఇవ్వకుండా నెలవారి మామూలుగా వసూలు చేస్తున్నారని పలువురు



విశ్వసనీయ సమాచారం. ఎక్సైజ్ ఎస్ఐ ని దగ్గరకు వెళ్లి తనిఖీపై వివరణ ప్రజా జ్యోతి అడగగా ఏమీ లేదంటూ నర్సాపూర్ ఎక్సైజ్ ఎస్సై హితో పలికారు. ఇదే మీ చూద్దామని అడగగా ఏమైనా ఉంటే ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ నో అడగాలి అని నమ్మబలికారు. కలకల్, పారిశ్రామిక ప్రాంతం కావడంతో గంజాయి పట్టుకోలేని దుస్థితి ఏర్పడింది. ఇలాంటి ఎక్సైజ్ అధికారులు మామూళ్లకు అలవాటు పడి కళ్ళు దుకాణాలతో మొదలు పెట్టుకొని బెల్టు షాపులతో సక్ష సంబంధాలు తో బస్సులకు పాల్పడుతున్నట్లు పలువురు వ్యాపారవేత్తలు ఆరోపిస్తున్నారు.

# ప్రజాజ్యోతి కథనానికి స్పందన

-రాంసాన్ పల్లి వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్

-ప్రారంభించనున్న ఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం

అందోలు, నవంబర్ 30( ప్రజాజ్యోతి):

'మా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి సరూ..' అంటూ ప్రజాజ్యోతి ప్రచురించిన కథనానికి స్పందనగా రాంసాన్ పల్లి కూడలి వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ అందుబాటులోకి రానుంది. సంగారెడ్డి జిల్లా అందోలు మండలం రాంసాన్ పల్లి, ఎర్రారం నేరడిగుంట గ్రామాల కూడలి వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల గ్రామాలైన రాంసాన్ పల్లి తాండ, కొత్తపల్లి, కన్సాన్ పల్లి, కిచ్చన్న పల్లి, దానంపల్లి గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని పరిసర గ్రామాల ప్రజావాణా అవసరాన్ని గతంలో ప్రజాజ్యోతి ప్రచురించింది. సమస్య పరిష్కారానికి, అవసర ప్రాధాన్యతకు అనుగుణంగా ఆర్టీసి రెక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయుటకు నారాయణఖేడ్ డీపో మేనేజరు సుముఖత వ్యక్తం చేసారు. సోమవారం అనగా 02-12-2024న రాంసాన్ పల్లి, నేరడిగుంట, ఎర్రారం గ్రామాల కూడలి వద్ద రెక్వెస్ట్ స్టాప్ ను ఖేడ్ డీపో మేనేజరు మల్లేశం ప్రారంభించనున్నారు. రెక్వెస్ట్ స్టాప్ ఏర్పాటుతో పరిసర గ్రామాల ప్రజల ప్రజారవాణా సులభతరం కానుంది. చాలా కాలంగా విద్యార్థులు, పరిసర గ్రామాల ప్రజలు రెక్వెస్ట్ స్టాప్ కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడంతో వారు సంతోషపడుతున్నారు.

రెక్వెస్ట్ స్టాప్ ప్రారంభం సందర్భంగా దివ్యాంగులకు బస్ పాస్ మేళ

రాంసాన్ పల్లి కూడలి వద్ద రెక్వెస్ట్ స్టాప్ ప్రారంభం సందర్భంగా 'దివ్యాంగులకు బస్ పాస్ మేళ' కార్యక్రమం చేపడుతున్నట్లు ఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు పరిసర గ్రామాల ప్రజల వినతుల మేరకు రాంసాన్ పల్లి కూడలిని ఆర్టీసీ రెక్వెస్ట్ స్టాప్ గా పరిగనిస్తూ సోమవారం రెక్వెస్ట్ స్టాప్ ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాంసాన్ పల్లి కూడలి వద్ద దివ్యాంగులకు


ప్రజాజ్యోతి

మా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి సారూ...



బస్ పాస్ సౌకర్యం కల్పించుటకు ప్రత్యేక కౌంటరును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన దివ్యాంగులు తమ సదరం సర్టిఫికేట్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్ కాపీలతో పాటు ఒక ఫోటో 50 రూపాయల తో సోమవారం రాంసాన్ పల్లి వద్ద ఏర్పాటు చేసే బస్ పాస్ మేళ కు హజరు కావాలని తెలిపారు. సోమవారం నిర్వహించే ఈ ప్రత్యేక కౌంటర్ ఉదయం నుండి సాయంత్రం వరకు ఉంటుందని, విద్యార్థులు కొత్త బస్ పాస్ లు మరియు రెన్యూవల్ సౌకర్యం పొందవచ్చని అన్నారు. పూర్తి వివరాలకు మార్కెటింగ్ సేల్ ఇన్చార్జి పాండు 9441071134, డిఎం 9959223170 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సదవకాశాన్ని పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఉపయోగించు కోవాలని డిపో మేనేజర్ మల్లేశం కోరారు.

# మహబూబ్ నగర్ "రైతు పండుగ"

-బహిరంగ సభకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు

కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్30

మహబూబ్ నగర్ లో రైతు పండుగ భారీ బహిరంగకు కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం రోజున భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు,రైతు కూలీల పక్షపాతి ప్రభుత్వం అని, రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి కృషి చేస్తున్నారని వారు అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒక్క ఏడాదిలోనే అన్నదాతల సంక్షేమానికి రూ.54,280 కోట్లు ఖర్చు చేసిన ఘనత మనప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని వారు అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ, సన్న ధాన్యానికి క్వింటల్ కు 500 రూపాయలు బోనస్ అందజేయడంతో రైతుల మోఖంలో వెలుగులు నిండాయని వారు అన్నారు. అదే విధంగా సంక్రాంతి నుండి రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 7500 పెట్టుబడి సహాయం అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారని త్వరలోనే నెరవేరబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు

# పశువుల పెంపకంలో..జాగ్రత్తలు పాటించాలి

-పశు వైద్యాధికారి సౌమ్య రెడ్డి



పాపన్నపేట,నవంబర్ 30(ప్రజాజ్యోతి):

పశువుల పెంపకంలో తగు జాగ్రతలు పాటించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ సౌమ్యరెడ్డి పాడి రైతులకు సూచించారు. శనివారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధి లోని నాగ్సన్ పల్లి గ్రామంలో పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పశు పోషణ, వ్యాధి నిరోధక పోషణ పై అవగాహనా కల్పించారు. పాడి పశువులు పెయ్యాలు సకాలంలో ఎదకు వచ్చేలా, చుడి కట్టేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా శిభిరంలో 57 పశువులకు గర్భస్థ పరీక్షలు, 18 పశువులకు సాధారణ చికిత్సలు, 11 పశువులకు గార్భదారణ టీకాలు, 52 దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. ఇందులో భాగంగా డాక్టర్ నాగార్జున పాటిల్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సలావుద్దీన్, సతీష్ కుమార్, గోపాల్, శివాజీ, గోపాల మిత్ర సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి, గోపాల మిత్రులు షర్ఫుద్దీన్, సాయిలు, బాలరాజ్, సిబ్బంది యాదయ్య,సుధాకర్ ఉన్నారు.

# సిర్గాపూర్ పి.హెచ్.సి కి ఖచ్చితంగా 108 అంబులెన్స్ కావాలి...

- డి.ఎం.హెచ్.వో గాయత్రి దేవికి వినతి పత్రం అందించిన బీజేపీ సీనియర్ నాయకుడు అరుణ్ రాజ్ శేరికర్



సిర్గాపూర్ నవంబర్ 30(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఖచ్చితంగా 108 అంబులెన్సు కావాలని డి.ఎం.హెచ్.వో గాయత్రి దేవికు వినతిపత్రం అందించిన బీజేపీ సీనియర్ నాయకుడు అరుణ్ రాజ్ శేరికర్. ఆయన మాట్లాడుతూ...సిర్గాపూర్ మండలానికి 108 మంజూరైన దాన్ని మరొక చోటికీ మంజూరు చేయడం సమంజసం కాదని అన్నారు. సిర్గాపూర్ మండలం ఏర్పాడి చాల ఎల్లుగా ఆరోగ్య రీత్యా మండల ప్రజలు అవస్థలు పడుతున్నారని, ఖచ్చితంగా అంబులెన్స్ అందించాలని సంగారెడ్డి జిల్లా వైద్యాధికారిని కోరారు. సిర్గాపూర్ నుండి అత్యవసర సేవల కొరకు 108 అంబులెన్సు కావాలన్నా దగ్గరలో ఉన్న మండలాలకి దూరం కంగ్టి 22 కి.మీ, నారాయణఖేడ్ 12 కి.మీ, కల్హేర్ 17 కి.మీ దూరం నుండి అంబులెన్స్ సిర్గాపూర్ మండలంలోని ఒక్క గ్రామానికీ రావాలంటే కూడా అప్పటి వరకు ప్రాణహాని అయిన జరగొచ్చు కాబట్టి సిర్గాపూర్ పి.హెచ్.సి కి అంబులెన్స్ యెంతో అవసరమని డి.ఎం.హెచ్.వోకి కోరారు.

# రెగ్యులరైజ్..చేయాలి



**పాపన్నపేట,నవంబర్ 30(ప్రజాజ్యోతి):**
తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని నిరసన చేపట్టారు. పాపన్నపేట మండల వనరుల కార్యాలయం వద్ద వివిధ పాఠశాలలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు నల్లబ్యాడ్జి లు ధరించి శనివారం నిరసన దీక్ష చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు గత ఏడాది సెప్టెంబర్ 13 న హన్మకొండ లో చేపట్టిన దీక్షకు కాంగ్రెస్ పార్టీ తరపున రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోతే డిసెంబర్ మొదటివారం లో సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఇందులో భాగంగా సత్యనారాయణ, నవాజ్ రెడ్డి, దేవయ్య, మహేశ్వరి, బాలలక్ష్మి, పాషా, ఏగొండ, శ్రీను తదితరులు ఉన్నారు.

# విద్యార్థి దశ నుండి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

**– వైజ్ఞానిక ప్రదర్శనలో అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి**

**మెదక్ (ప్రజాజ్యోతి )**
విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలి. మెదక్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్స్పైర్ మరియు వైజ్ఞానిక ప్రదర్శనను వివిఎంఆర్ బి సంస్థ చైర్మన్ మరియు కరీంనగర్ నిజామాబాద్, మెదక్ అదిలాబాద్ పిఆర్ టియు అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి శనివారం నాడు వెల్దీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ .శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచం పరుగులు తీస్తున్న సమయంలో విద్యార్థి దశ నుండి శాస్త్రీయ దృక్పథం విద్యార్థులు అలవర్చుకోవాలని శాస్త్ర సాంకేతిక రంగంలో ఉపయోగించి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించుకునే విధంగా విద్యార్థులు ఆలోచన చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుంకరి కృష్ణ, సామ్యానాయక్ బాధ్యులు, పీడీ గంగాల రమేష్, ఎల్ మల్లారెడ్డి ,దయానంద్,శిరేగే చంద్రశేఖర్, ఇమ్మడి సంతోష్ కుమార్, సత్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు సభకి..హస్తం శ్రేణులు



**పాపన్నపేట,నవంబర్ 30(ప్రజాజ్యోతి):**
మహబూబ్ నగర్ పాలమూరు రైతు పండుగ బహిరంగ సభకి మండల హస్తం శ్రేణులు శనివారం తరలి వెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈసభకు వస్తున్న సందర్భంగా జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, యువజన కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి నాగమాధురి, ఏఈఓ జనార్ధన్, పలు గ్రామాల రైతులు సభకి వెళ్లారు. ప్రజా పాలన లో తెలంగాణలో రైతులకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్, కిసాన్ సెల్ నాయకులు పేర్కొన్నారు.

# రైతుల క్షేమం కోరేది కాంగ్రెస్సే మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్

**-మహబూబ్ నగర్ తరలి వెళ్లిన రైతులు, పార్టీ శ్రేణులు**

**కొల్చారం (ప్రజాజ్యోతి ):**
పేద ప్రజల కోసం రైతుల పట్ల చిత్తశుద్ధితో పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ స్పష్టం చేశారు. శనివారం నాడు మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండుగకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, రైతులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఎన్నికల్లో రైతుల సంక్షేమం కోరి చేసిన వాగ్దానాలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అధికారం చేపట్టి నుండి ఇప్పటివరకు రెండు లక్షల రుణమాఫీ తో పాటు 54, వేల 280 కోట్ల రూపాయలను రైతుల సంక్షేమానికి ఖర్చు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మరి ఈరోజు మహబూబ్ నగర్ రైతు పండుగ వేదికగా రైతుల కొరకు సబ్సిడీ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించ బోతున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పైన అసత్య ప్రచారాలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు.తరలి వెళ్లిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్నగారి



శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి. అశోక్, మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లా రెడ్డి, వ్యవసాయ నోడల్ అధికారి బాల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ,మాజీ సర్పంచులు నాగరాణి నర్సింలు, మాధవి శ్రీశైలం, బద్య నాయక్, వివిధ హోదాలో ఉన్నకాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజు, శ్రీశైలం, గొండ కృష్ణ, రాయన్న ,రైతులు పాల్గొన్నారు.

# ఇఎంపిఈఈ డిస్లరి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె

**-దిగివచ్చిన యజమాన్యం..డిమాండ్స్ కు అంగీకారం**
**-పోరాటాలతోనే కార్మికులు హక్కులు సాధించుకోవాలి**
**-సిఐటియు ఆందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్**

**అందోలు, నవంబర్30 (ప్రజాజ్యోతి)**
అందోలు నియోజకవర్గ పరిధిలోని చౌటకూర్ గ్రామ శివారులో గల ఇఎంపిఈఈ డిస్లరీ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా చేస్తున్న సమ్మెకు కంపెనీ యాజమాన్యం దిగివచ్చింది. కంపెనీ యజమాన్యం యూనియన్ నాయకులతో చర్చలు జరిపి చట్టపరంగా రావలసిన వేతనం, ఈఎస్ఐ, ఐడి కార్డ్స్ చెల్లిస్తామని వ్రాతపూర్వకంగా హామీ ఇవ్వడంతో కార్మికులు సమ్మె విరమించారు. ఈ సందర్భంగా సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ వర్కర్స్ పనిచేస్తున్నా మినిమం వేజ్, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించడం లేదని, కార్మికులను కాంట్రాక్టర్స్ నిలువు దోపిడీ చేస్తున్నారని దీనికి నిరసనగా సిఐటియూ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు సమ్మెను చేపట్టి



కాంట్రాక్టు కార్మికులకు న్యాయం జరిగేలా కృషి చేసినట్లు తెలిపారు. కంపెనీ యాజమాన్యం కార్మికుల డిమాండ్ల అమలుకు వ్రాతపూర్వక హామీ ఇవ్వడంతో సమ్మె నిర్మించడం జరిగిందని అన్నారు. పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులు సాధించుకోవాలని అన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం సిఐటియు అలుపెరుగని పోరాటం చేస్తుందని, కార్మికుల పక్షాన సిఐటియు పోరాడుతూ వారికి అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ యూనియన్ నాయకులు సత్యం, పోచయ్య, పెంటయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అందించిన ఉత్తమ సేవలతోనే గుర్తింపు

**-పదవి విరమణ పొందిన పంచాయతీ రాజ్ డిఇ ఈశ్వర్ నాయక్ కు సన్మాన సభలో జైపాల్ నాయక్**

**అందోలు, నవంబర్30 (ప్రజాజ్యోతి):**
విధి నిర్వహణలో అందించిన ఉత్తమ సేవలతోనే గుర్తింపు లభిస్తుందని పంచాయతీరాజ్ శాఖలో డిఈ గా విధులు నిర్వహించి నేడు పదవి విరమణ పొందిన రామయంపేట పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ ఈశ్వర్ నాయక్ కు సన్మాన సభలో జైపాల్ నాయక్ అన్నారు. గిరిజన సంక్షేమ సంఘం కార్యాలయంలో శనివారం నాడు డిప్యూటీ ఇంజనీర్ ఈశ్వర్ నాయక్ కు ఘనంగా పూలమాల శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా



అధ్యక్షులు జైపాల్ నాయక్ మాట్లాడుతూ.. ఉద్యోగులు విధి నిర్వహణలో అందించిన ఉత్తమ సేవలతోనే గుర్తింపు లభిస్తుందని, ఉద్యోగరీత్యా పదవి విరమణ అనేది సహజమని, మారుమూల గిరిజన తండాలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి, 1986 లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టి సుమారు 38 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. నేడు పదవి విరమణ పొందుతున్న డిప్యూటీ ఇంజనీర్ ఈశ్వర్ నాయక్ వారి భావి జీవితాన్ని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పదవి విరమణ తర్వాత ఈశ్వర్ నాయక్ వారి సమయాన్ని సమాజ సేవ కై కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ నాయక్, మాజీ ఎంపీటీసీ కోలా సుదర్శన్, సుభాష్ నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ నాయక్, సుధీర్ రాథోడ్, కిరణ్ నాయక్, అకేష్ లు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై అధికారుల మత్తు లో మనోహరాబాదుకు వంట గ్యాస్ వివక్ష...

- జిల్లా సివిల్ సప్లై అధికారి నిర్లక్ష్యంతోనే ఇలాంటి ఇబ్బందులు పడుతున్నాం అంటున్న మహిళలు
- జిల్లా సివిల్ సప్లై అధికారి మహిళ అయు ఉంటే మహిళల కోసం మానవత్వంతో పాటు
- మండలం ఏర్పడి ఏళ్లు గడుస్తున్న భారత్ గ్యాస్ సప్లై లో నిర్లక్ష్యం వహిస్తున్న ఏజెన్సీలు
- 35 కిలోమీటర్ల దూరంలో నుంచి దేవి భారత్ గ్యాస్ పొందలేకపోతున్నామని మహిళల
- మీడియాని చిన్న చూపు చూస్తున్న దేవి భారత్ గ్యాస్ ఏజెన్సీ యజమాన్యాలు




మనోహరాబాద్, నవంబర్ 30 ( ప్రజా జ్యోతి )

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మెదక్ జిల్లాకు సంబంధించి సివిల్ సప్లై అధికారిగా ఉన్న మహిళ వంట గ్యాస్ సప్లై విషయంలో అన్యాయం చేస్తుందని మండలంలోని పలు గ్రామాల మహిళలు ఆరోపిస్తున్నారు. మహిళలకు న్యాయం చేయలేని సివిల్ సప్లై అధికారిగా జిల్లాలో పనిచేయకుండా గుడ్డి గుర్రం పళ్ళు తోమేటట్లుగా ఉండాలని మనోహరాబాద్ మండలంలోని పలు గ్రామాల మహిళలు ఆరోపిస్తున్నారు. నిత్యం ప్రతి ఇంటికి వంటగ్యాస్ అవసరం ఉంటుందని ప్రభుత్వానికి తెలుసు దీంతోపాటు ప్రభుత్వ జీతం తీసుకుంటున్నా మహిళ సివిల్ సప్లై అధికారి ప్రణీత రెడ్డి, పట్టించుకోకుండా ఆమె అవసరాల కోసం అడ్డదారులు తొక్కుతున్నారని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు వాపోతున్నారు. ప్రతి ఇంటికి నిత్యం వంటగ్యాస్ అవసరమని తెలుసున్నప్పుడు మండల కేంద్రమైన మనోహరాబాద్ లో భారత్ గ్యాస్ ఏజెన్సీ ఎందుకు నిర్వహించడం లేదని పలువురు మహిళలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మెదక్ జిల్లాలో అత్యధిక ప్రఖ్యాతిగాంచిన పారిశ్రామిక ప్రాంతమైన మనోహరాబాద్ మండలంలోని కాలాకల్ ఇతర గ్రామాలకు దేవి భారత్ గ్యాస్ సమయానికి సరఫరా చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు ఆరోపిస్తున్నారు. సివిల్ సప్లై అధికారైన ప్రణీత రెడ్డి, కి చిత్తశుద్ధి ఉంటే మనోహరాబాద్ మండల కేంద్రానికి భారత్ గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉపాధ్యాయురాలు రజిత

- అభినందించిన ఎంపీ రఘునందన్ రావు



మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో తన ప్రతిభను చాటి ఉపాధ్యాయురాలు రజిత రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రెండు రోజులు పాటు జరుగుతున్న జిల్లాస్థాయి ఇన్స్పైర్ ముగింపు శనివారం నాడు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు హాజరై వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభను చాటి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉపాధ్యాయురాలు రజితను ఎంపీ రఘునందన్ రావు అవార్డు అందజేసి అభినందించారు. ఉపాధ్యాయ ఎగ్జిబిట్ విభాగంలో మనము వృధాగా పడేసే వరీ పొట్టు100 గ్రా కొబ్బరి పీచు పొట్టు10 గ్రా పిస్తా పట్టు50 గ్రా ,తుమ్మ బంక100 గ్రా ,కార్న్ ఫ్లోర్ పౌడర్25 గ్రా , సాబ్దానికి గింజల పౌడర్,నీరు వీటిని కొంత నిష్పత్తిలో తీసుకొని మిశ్రమం లాగా తయారు చేయాలి. వీటిని ఒక గ్లాస్ ఆకారంలోఅమర్చి 170 డిగ్రీస్ వద్ద మైక్రోఓవెన్‌లో 15 నిమిషాలలో ఉంచితే మనకి నేచురల్ కప్ తయారవుతుంది. మనం వేడి వేడి నీటిని తాగవచ్చు కాఫీ టీ తాగవచ్చు సూప్స్ తాగవచ్చు దీన్ని వాడిన తర్వాత మళ్లీ నేచరల్ డిస్పోజబుల్ కప్స్ ని ఎరువుగా వాడుకోవచ్చు. దీనివల్ల మనం ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చు మనం పర్యావరణానికి కూడా మేలు జరుగుతుంది. దీని వల్ల మనకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. దాదాపుగా ప్రపంచంలో 250 బిలియన్ కప్స్ తయారవుతున్నాయి. రోజూ కోటి మంది పైగా టీని తాగుతున్నారు. పేపర్స్ కప్స్ ని రీసైక్లింగ్ చేయలేం కాబట్టి ఈ నేచురల్ కప్స్ ద్వారా మనము మన పర్యావరణానికి మేలు చేయగలిగిన వాళ్ళము అవుతామని ఉపాధ్యాయురాలు రజిత వివరించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం, మందముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 30 ( ప్రజా జ్యోతి)

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్, మంగాపురం కాలనీ సంబంధించిన బి వంశీ అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ నాయకుడు ఉదయ్ కిరణ్ , తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా 1,60,000/- రూపాయలు, పి హారిక 2,50,000/-,ఉమదేవి 1,50,000/- ఉప్పల్ లక్ష్మ రెడ్డి కాలనీ ,మంజూరు చేయించి శనివారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమం లో తౌఫిక్ రఫీక్ ,తుమ్మల దేవి రెడ్డి, అలీమ్ ,అన్వర్ ,హనుమంత్ అఫ్జల్ ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలి

-మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి



కీసర/నవంబర్/30(ప్రజా జ్యోతి)

నాగారం పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి అధ్యక్షతన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుధ్యం పనులకు అర్బన్ డే లో బాగంగా 1 డిసెంబర్ 2024 నుండి 9 డిసెంబర్ 2024 వరకు రోజువారీ కార్యక్రమాలను విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవి సతీమణి ప్రధమ వర్ధంతి



మేడ్చల్ జిల్లా నవంబర్ 30( ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం రవి సతీమణి కీఃఎఃశేఃఎ గడ్డం లక్ష్మి ప్రసన్న మొదటి వర్ధంతి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, పొన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఇతరులు పాల్గొని గడ్డం లక్ష్మీ ప్రసన్న చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది.

# హెచ్ఎంటి రోడ్డు కల్వర్టు పనులను పరిశీలించిన కార్పొరేటర్ కొలుకుల జగన్

కుత్బుల్లాపూర్ నవంబర్ 30(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ లికార్పొరేటర్ కొలుకుల జగన్ ఈ.ఈ కిష్టప్ప కలిసి శనివారం రోజు డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట నుండి షాపూర్ నగర్ వెళ్లే రోడ్డు కల్వర్టు 96 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన, అభివృద్ధి పనులను పరిశీలించారుఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్ అభివృద్ధి కోసం శాయ శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటినుండి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. ముఖ్యంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తదితర మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఈ తిరుపతి నాయకులు. మల్లేష్ గౌడ్. పాపయ్య గౌడ్. ఏసురత్నం. పాపిరెడ్డి. సి.ఎస్ దాసు. సాయిబాబా. సునీల్ రెడ్డి. నరేష్ గుప్తా.తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ నవంబర్ 30(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిరుపేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా మారిందని, ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ వినియోగించు కోవాలని మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన బి.వెంకటమ్మ,ఎన్.రాధికలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 51,000/-, 40,000/- చెక్కులను ఇద్దరికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో అందించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ భాదిత మహిళ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొబ్బరంగారావు, దుగ్యాల సాయిప్రసాద్, రామచంద్ర రెడ్డి, ప్రవీణ్, రంగారావు, నవీన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, బండి సాయి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని క్రీడా పోటీల్లో రాణించాలి

**-కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**






కుత్బుల్లాపూర్ నవంబర్ 30(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ లోని ది ఇంగ్లీష్ స్కాలర్స్ హై స్కూల్ వారు ఇటీవల నిర్వహించిన స్పోర్ట్స్ మరియు గేమ్స్ యొక్క కార్యక్రమమ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా క్రీడా పోటీ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మొమెంటోలనూ అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలి మరియు అదేవిధంగా అన్ని క్రీడా పోటీల్లో చురుకుగా పాల్గొని రాణించాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో బౌరంపేట పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, మురళి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీశైలం, మరియు స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండుగ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన కలెక్టర్





నాగర్ కర్నూల్ నవంబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గత మూడు రోజులుగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు పండుగ వేడుకల్లో భాగంగా శనివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుండి రైతులను ఉద్దేశించిన ప్రసంగించిన సదరు కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ద్వారా నాగర్ కర్నూల్ మండలంలోని తూడుకుర్తి గ్రామ రైతు వేదికలో గ్రామానికి చెందిన పలువురు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వీక్షించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మంత్రులు అధికారుల ప్రసంగాన్ని రైతు వేదికలో రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనేక సదుపాయాలను కల్పించడంతోపాటు రైతు రుణమాఫీ, పంట నష్టపరిహారాలు, సన్న రకం వడ్లకు ప్రతి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందజేయడంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో జిల్లాలోని రైతంగానికి ఎంతో లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది రైతులు అధిక సంఖ్యలో నేరుగా రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుండి 250 బస్సుల్లో బయలుదేరి వెళ్లి మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించే రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొని, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, లాభసాటి విధానాలు, వివిధ పంటల ఉత్పత్తిపై అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.గత మూడు రోజులుగా జిల్లా నుండి అనేక మంది రైతులు పాల్గొని తమ అభిప్రాయాలను, సందేహాలను శాస్త్రవేత్తలతో నివృత్తి చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.నేటి రైతు పండుగ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని రైతువేదికల్లో ఏర్పాటు చేసి రైతులతో కలిసి ఆయా మండలాల అధికారులు వ్యవసాయ అధికారులు పాల్గొని వీక్షించినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో జాబ్ మేళా లు ఎంతగానో ఉపయోగపడతాయి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి( ప్రజా జ్యోతి) నవంబర్ 30

షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె.గార్డెన్స్ నందు ఆల్ ఇండియా పయం ఈ ఇన్సాని యత్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె పి.వివేకానంద్ మాట్లాడు తూ నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో జాబ్ మేళాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఇలాంటి జాబ్ మేళా లను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి జాబ్ మేళాలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఆల్ ఇండియా పయం ఈ ఇన్సానియత్ ఫోరం సభ్యులకు అభినందనలు. అనంతరం జాబ్ మేళా ద్వారా ఉపాధి పొందిన అర్హులైన యువతి, యువకులకు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, నాయకులు అమీర్ ఖాన్,




ఫెరోజ్, మోయిజ్ భాయ్, మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఆజం, అర్షద్, సాజిద్, ఇస్మాయిల్, కార్యక్రమ నిర్వాహకులు మౌలానా అస్లం, మౌలానా హనీఫ్, బ్రహ్మానంద రెడ్డి, ప్రసాద్ రావు, షౌకత్, ఇర్ఫాన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

**- ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరి అరుణ్ కుమార్**

**- విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటు**

**- ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి**




చేవెళ్ల నవంబర్ 30(ప్రజా జ్యోతి):

చేవెళ్ల నియోజకవర్గంలో ప్రభుత్వ విద్య సంస్థల బందు విజయవంతం చేయడం జరిగిందని చేవెళ్ల డివిజన్ ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్ కుమార్ అన్నారు. శనివారం వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ చేవెళ్ల నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల బంద్ విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గురుకుల సంక్షేమ హాస్టల్లో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత లేని కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో అవస్థకు గురవుతున్నారని ఈ వరుస ఘటనాలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలన్నారు. రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన మిడ్ డే మిల్స్ చార్జీలను పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రభుత్వ పాఠశాల భవనాలు శిధిలావస్థలో ఉన్నాయని ఎప్పుడు కులుతాయో అన్ని విద్యార్థులు ఉపాధ్యాయులు భయపడుతున్నారన్నారు. విద్యారంగ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యల పైన స్పందించి విద్యార్థులు సమస్యలను పరిష్కరించాలన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు చరణ్ గౌడ్, బేగరి తేజ, చందు, సాయి గౌడ్, బన్నీ, అనిల్ కుమార్, బబ్లు, విష్ణు, ఇర్ఫాన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 7 నుండి సీఎం కప్ క్రీడా పోటీలు

-మూడు దశల్లో సీఎం కప్ క్రీడా పోటీలు

-క్రీడా పోటీలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలి

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, నవంబర్ 30, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-



డిసెంబర్ 7వ తేదీ నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించి ఉన్నారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం కలెక్టరేట్లో సీఎం కప్ క్రీడా పోటీలపై మండల ప్రత్యేకాధికారులు , వివిధ స్పోర్ట్స్ కమిటీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. డిసెంబర్ 7, 8 తేదీలలో గ్రామస్థాయిలో సీఎం కప్ పోటీలు , డిసెంబర్ 10 నుండి 12 వరకు మండల స్థాయిలో, 16వ తేదీ నుండి 21 వరకు జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం నిష్పక్షిక వాతావరణం లో జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి వివిధ శాఖల అధికారులు కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయి, మండల, మునిసిపల్ ,జిల్లాలో జరిగే పోటీలకు విస్తృత ప్రచారం చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు .మండలంలోని యువజన సంఘాలు మహిళా సంఘాలు సభ్యులను క్రీడా పోటీల్లో భాగస్వాములను చేయాలన్నారు. అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు మహిళా ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజా ప్రతి నిధులను, క్రీడా పోటీలకు ఆహ్వానించాలని సూచించారు. క్రీడా పోటీలకు అవసరమైన అన్ని సౌకర్యాలు మండల గ్రామస్థాయిలో కల్పించాలని క్రీడా ప్రాంగణంలో తాగునీటి వసతి, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు వచ్చేలా క్రీడా పోటీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డి ఆర్ ఓ పద్మజ రాణి ,జిల్లా యువజన, మరియు క్రీడా శాఖాధికారి ఏం. ఖాసీం బేగ్ , సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు .

## నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో జాబ్ మేళా లు ఎంతగానో ఉపయోగపడతాయి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ నవంబర్ 30(ప్రజా జ్యోతి )



షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎం.జె.గార్డెన్స్ నందు ఆల్ ఇండియా పయం – ఈ– ఇన్సానియత్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో జాబ్ మేళాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఇలాంటి జాబ్ మేళా లను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి జాబ్ మేళాలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఆల్ ఇండియా పయం ఈ – ఇన్సానియత్ ఫోరం సభ్యులకు అభినందనలు. అనంతరం జాబ్ మేళా ద్వారా ఉపాధి పొందిన అర్హులైన యువతి, యువకులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, నాయకులు అమీర్ ఖాన్, ఫెరోజ్, మోయిజ్ భాయ్, మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఆజం, అర్షద్, సాజిద్, ఇస్మాయిల్, కార్యక్రమ నిర్వాహకులు మౌలానా అస్లం, మౌలానా హనీఫ్, బ్రహ్మానంద రెడ్డి, ప్రసాద్ రావు, షౌకత్, ఇర్ఫాన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

- శంషాబాద్ ఏఈఎస్ శ్రీనివాస్ రెడ్డి

- పదవి విరమణ పొందిన మహమ్మద్ జాకీర్ అలీకి ఘనంగా వీడ్కోలు పలికిన చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు

చేవెళ్ల నవంబర్ 30(ప్రజా జ్యోతి):



ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని శంషాబాద్ ఏఈఎస్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రొహి బిషన్–ఎక్సైజ్ డిపార్ట్మెంట్ లో 37 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ జాకీర్ అలీ పదవి విరమణ కార్యక్రమాన్ని చేవెళ్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ ఈ ఎస్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జాకీర్ అలీ కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ...ప్రొహిబిషన్–ఎక్సైజ్ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తూ అందరివాడుగా ఉంటూ ఎంతో ప్రేమతో ఆప్యాయంగా అందరినీ కలుపుకొని డ్యూటీ చేసిన మహమ్మద్ జాకిర్ అలీ శేష జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా తన కుటుంబ సభ్యులతో గడపాలని ఆకాంక్షించారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు. సీఐ శ్రీలత మాట్లాడుతూ.. ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖకు అలీ చేసిన సేవలు ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం జాకీర్ అలీని ఎక్సైజ్ పోలీసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ యూనియన్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, చేవెళ్ల స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎండి ఖజమోనుద్దీన్, శ్రీనివాస్, వెంకటేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాదేవపురంలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

-పట్టించుకోని అధికారులు



కుత్బుల్లాపూర్ నవంబర్ 30 ప్రజా జ్యోతి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సర్కిల్ 26 గాజుల రామారం పరిధిలో మహాదేవ పురంలో అక్రమ నిర్మాణాలు చేపడు తున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఎలాంటి అను మతులు లేకుండా నిర్మాణాలు చేపడు తున్న ప్పటికీ పట్టించుకున్న పాపాన పోవట్లేదు. మరికొన్ని భవనాలు రెండెంతస్తులకు పర్మిషన్లను తీసుకొని ఏకంగా ఐదు, ఆరు ఫ్లోర్లను నిర్మించు కోవడం ఇక్కడ పరిపాటి అయిపో యింది. ఎలాంటి అనుమతి లేకుండా మహాదేవ పురంలోని బై నెంబర్లలో యదేచ్ఛగా షెడ్లు నిర్మాణం చేపడుతున్నారు. కేవలం కోర్టు ఆర్డర్తో రిజిస్ట్రేషన్ కు మాత్రమే అనుమతి ఉన్న బై నెంబర్లలో బిల్డింగ్ నిర్మాణాలు, షెడ్లు, కమర్షియల్ షెడ్లు నిర్మించి అధికారులకు సవాల్ విసురుతున్నారు. ఇప్పటి కైనా ఇలాంటి నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## జిల్లాలో కెనరా బ్యాంక్18వ శాఖను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

-వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచన






సంగారెడ్డి, నవంబర్ 30, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి బై పాస్ వద్ద కెనరా బ్యాంకు తన 18వ శాఖను బ్యాంకు ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుహాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకులు రైతులకు, ఎం ఎస్ ఎం ఈ, ఉపాధి, అన్ని ప్రాధాన్యత రంగాలకు ఎటువంటి అడ్డంకులు కల్పించకుండా ఖాతాదారులకు విరివిగా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను కోరారు. ఈ సందర్భముగా కెనరా బ్యాంకు వారు సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా పోతిరెడ్డి పల్లి జెడ్ పి హెచ్ స్కూల్ వారికీ నలభై నాలుగువేల ఏడువందల ఏడు రూపాయలు వెచ్చించి సౌండ్ సిస్టం ను అందించారు . ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బి శ్రీనివాస్ , జిల్లాలీడ్ బ్యాంక్ మేనేజర్ గోపాల్ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయంలో అన్నదానం



శామీర్ పేట్, నవంబర్ 30,(ప్రజాజ్యోతి)

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రిలోని అతి పురాతణమైన శ్రీ విష్ణు శివాలయంలో శనివారం సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయం చుట్టు ప్రదక్షణలు చేసి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఉద్దెమర్రి గ్రామానికి కీ.శే. సింగిరెడ్డి నర్సింహా రెడ్డి జ్ఞాపకార్థం వారి మనుమళ్ళు, మనవరాళ్ళు కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు.ముందుగా శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలను ఆలయ కమిటి చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది..

**-శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్...**




కూకట్ పల్లి, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రజలు అనారోగ్యం కారణంగా చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. కూకట్ పల్లి డివిజన్ ప్రగతి నగర్ నగర్లో నివాసం ఉండే బూటన్ దేవి కి మంజూరైన (60,000) వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మందుల శివకుమార్, మాచర్ల విష్ణు లతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐఐ తెలంగాణ కార్పొరేట్ క్రికెట్ లీగ్ టైటిల్

ముషీరాబాద్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :

నగరంలోని కేఎల్ ఆర్ క్రికెట్ గ్రౌండ్ లో ఇటీవల జరిగిన సిఐఐ తెలంగాణ కార్పొరేట్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ టైటిల్ ను ప్రొవిడెన్స్ గ్లోబల్ సెంటర్ 76 పరుగుల తేడాతో అరబిందో ఫార్మా లిమిటెడ్ పై గెలిచిందని నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ సంతోష్ జె 73 బంతుల్లో 208 పరుగులు చేయడంతో ప్రొవిడెన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసిందన్నారు. అరబిందో ఫార్మా లిమిటెడ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేయగా మొత్తం 354 పరుగులు చేసిన సంతోష్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో పాటు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు కూడా లభించిందని తెలిపారు.

# రైతు వేదిక లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన జిల్లా మంజిరా రైతు సమఖ్య నాయకులు

**- ప్రజా పాలన విజయోత్సవాలు అద్భుతం**

**-మంజిరా రైతు సమఖ్య అధ్యక్షుడు తుమ్మలపల్లి పృథ్వీరాజ్**

సంగారెడ్డి , నవంబర్ 30,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా శనివారం మహబుబునగర్ లో జరుగుతున్నటువంటి రైతు పండుగను పొతిరెడ్డిపల్లి రైతు వేదిక లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా మంజిరా రైతు సమఖ్య అధ్యక్షుడు తుమ్మలపల్లి పృథ్వి రాజ్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘురాం వీక్షించారు .ఈ సందర్భంగా పృథ్వీ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు పండుగ ఎంతో కన్నులవెందుల ఉందన్నారు. రైతే రాజన్న మనుగడతో ప్రభుత్వ ముందుకు సాగుతూ రైతన్నకు అన్ని విధాలుగా ఆదుకుంటుందని వివరించారు. జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల ఆనందంగా ఉందా ఉన్నారని ,అందుకు ముఖ్యంగా జిల్లా వాసి రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ ప్రజలకంఠ దండగా ఉంటున్నారన్నారు .ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన ఎన్నో కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ లు రాములు గౌడ్, మహమ్మద్ ఆనీస్ షెక్ సబెర్ మరియు రైతులు ధనుంజయ, బరతప్ప ,మల్లికార్జున్ ,శేట్టి సంగ్రామ్ , శివశంకర్ ,నాగిరెడ్డి ఎడిఎలు రమ్య ,వెంకట లక్ష్మీ, శ్రీనివాస్, ప్రతిబా తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన పంచాయతీ రాజ్ డిఈ ఈశ్వర్ నాయక్ కు ఘన సన్మానం

**-ఉద్యోగులు విధి నిర్వహణలో అందించిన ఉత్తమ సేవలతోనే గుర్తింపు లభిస్తుంది**

**-గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్**

సంగారెడ్డి ,నవంబర్ 30, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-



ఉద్యోగులు తమ విధి నిర్వహణలో అందించిన ఉత్తమ సేవలతోనే గుర్తింపు లభిస్తుందని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ అన్నారు.శనివారం గిరిజన సంక్షేమ సంఘం కార్యాలయంలో ఇటీవల పంచాయతీరాజ్ శాఖలో డిఈ గా విధులు నిర్వహించి నేడు పదవి విరమణ పొందిన రామయంపేట పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్ ఈశ్వర్ నాయక్ కు ఘనంగా పూలమాల శాలువాలతో సన్మానం చేశారు .ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో అందించిన ఉత్తమ సేవలతోనే గుర్తింపు లభిస్తుందని ఉద్యోగరీత్యా పదవి విరమణ అనేది సహజమని 1986 లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టి మారుమూల గిరిజన తండాలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి సుమారు 38 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి నేడు పదవి విరమణ పొందుతున్న డిప్యూటీ ఇంజనీర్ ఈశ్వర్ నాయక్ వారి భావి జీవితాన్ని ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షిస్తూ ఇకనుండి సమాజ సేవ కై కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్ ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ నాయక్ మాజీ ఎంపీటీసీ కోలా సుదర్శన్ , సుభాష్ నాయక్,మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ నాయక్ ,సుధీర్ రాథోడ్ కిరణ్ నాయక్ అకేష్ లు పాల్గొన్నారు.

## జై మాల జై జై మాలమాల బంధువులందరికీ జై భీమ్.జై మాల

**-మహిళా అక్క చెల్లెలు తెలంగాణ రాష్ట్రంలో రేపు హైదరాబాదులో జరగబోయే మాలల సింహగర్జన సభను విజయవంతం చేద్దాం**

(ప్రజా జ్యోతి )మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30

ఐక్యవేదిక ప్రభుత్వాలు గురించి మీరు వివిధ సామాజిక మాధ్యమాలలో పేపర్లలో టీవీలలో న్యూస్ ఛానల్ లో చూసే ఉంటారు. కావున మాలల సింహ గర్జన సభ డిసెంబర్ 1వ ఆదివారం రోజున హైదరాబాదులో జరుగుతుందన్న విషయం మీకు తెలుసు కాబట్టి నాకు ఎవరు చెప్పలేదు నాకు వ్యక్తిగతంగా ఫోన్ ఎవరు చెయలేదు కుల పెద్దమనిషి నాకు ఫోన్ చేయలేదు.ఈ లీడర్ నాకు ఫోన్ చేయలేదు ఆ లీడర్ నాకు ఫోన్ చేయలేదు అనే భావనను వదిలేయండి పార్టీల మీటింగ్ అయితే ముందు వరుసలో ఉండే మనం పార్టీ మీటింగ్ లకు జనాన్ని తరలించే విషయంలో ఆరాటపడే మనం.. ఇది మన మాలల మీటింగ్ మన మీటింగ్ ఇప్పుడు కూడా ముందు వరుసలో ఉండడానికి జనని తరలించడానికి ఆరాటపడాలని, ఎవరు చెప్పినా చెప్పకుంన్న మాల జాతిలో పుట్టినందుకు మాల మీటింగ్ కోసం తప్పకుండా రావల సిందిగా మీ పాదాలకు నమస్కరించి తెలియజేస్తున్నాము.



## తెలంగాణ ఉద్యమంలో పనిచేయలేదు.... ఉద్యమకారుల గురించి తనకేమి తెలియదు...

**-తెలంగాణ ఉద్యమకారుల గురించి నిజం ఒప్పుకున్న ఎమ్మెల్యే....**

**-కెసిఆర్ ను మరోమారు సీఎం చేద్దామని పగటి కలలు కంటున్న ఎమ్మెల్యేలు...**

**-ఎ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి...**



**బాలానగర్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :**

పది సంవత్సరాల తరువాత కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మొట్టమొదటి సారిగా నిజాన్ని నిర్భయంగా ఒప్పుకున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పని చేయలేదని మీరే వాస్తవం ఒప్పుకున్నారని, అదీ దుందిగల్ లో జరిగిన మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల దీక్షా దివాస్ కార్యక్రమంలో నిండు సభలో ఉద్యమకారుల గురించి ఏమీ తెలియదు అన్నారని, ఉద్యమకారులకు తెలుసు, మాకు తెల్వదుని అన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ సేవలు ఇక అవసరం లేదని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎపుడు కాంగ్రెస్ పార్టీలో చెరుదామా అని ఉవ్విళ్ళు ఊరుతున్నారని గుర్తుచేశారు. ఇండ్లు కూల గొట్టే పరిస్థితి ఎందుకొచ్చిందంటే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెరువులు, కుంటలు, నాలా లు అని ఏవీ చూడకుండా బఫర్ జోన్, ఎఫ్ టీ ఎల్ ప్రభుత్వ స్థలాలను యధేచ్చగా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణం చేశారు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకుల అక్రమాలను మాత్రమే కూలగొడుతుందని తెలిపారు. నువ్వు గద్దె దించలేవు, మీ పార్టీ పోరాడదని ఎద్దేవా చేశారు. మేడ్చల్ జిల్లాలో ఏ ఒక్క బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీలు మారరు అని నువ్వు ఎలా చెబుతావు, నువ్వే రేపో, మాపో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నావు, నీవు ఇచ్చిన హామీలు చెల్లవు, అయినా ఒక ఎమ్మెల్యే పార్టీ మారాలనుకుంటే ఆయన ఇష్టం, మారతాడు మారాడు, మీరు చెబితే పార్టీ మారడా...? మీరు టీడీపీ ఎమ్మెల్యేగా ఉండి టిఆర్ఎస్ పార్టీ లోకి ఎలా మారావో చెప్పాలని ఎద్దేవ చేశారు. కేసీఆర్ ను మళ్ళీ ముఖ్యమంత్రిని చెద్దామన్నది బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కంటున్న పగటి కలలు అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ఆనాటి నుండి అన్యాయమే జరుగుతుందని, ఉద్యమకారుల విషయంలో మీరు ఏనాడు కీలక పాత్ర పోషించావో ఒక్కసారి సెలవివ్వండి అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ ఒక్కటవుడు దేవుడెరుగు, కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు చేరదీసిన పార్టీ... ముర్కత్వమైన పార్టీ బిఆర్ఎస్ పార్టీఅని అన్నారు. కాంగ్రెస్ గద్దె ఎక్కడానికి లోలోపల సిద్ధం అవుతున్నావు అని జోస్యం చెప్పారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే ఎత్తులు..జిత్తులు నియోజకవర్గంలోని అమాయక ప్రజలకు తెలియవని, మా కాంగ్రెస్ పార్టీ నేతలకు తెలుసునని తెలిపారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల బాట ఎందుకు పట్టారో చెప్పాలని డిమాండ్

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**




**కూకట్ పల్లి, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనని చూసి ఓర్వలేక ఏదో ఒక రకంగా దెబ్బతీయాలని బీఆర్ఎస్ నేతలు ఫార్మ్ హౌస్ లో కూర్చుని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కుట్రలకు, అధికారులపై దాడులకు పాల్పడుతున్నారని శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లడుతూ ఎమ్మెల్యేల కొనుగోలు ఫాం హౌస్ కుట్ర వర్క్ ఔట్ కాలేదని ఇప్పుడు కేసిఆర్ ఫార్మ్ హౌస్ లో కూర్చుని గురుకులాల్లో కొందరితో గులాబీ నేతలు కుమ్మక్కై ఫుడ్ పాయిజన్ కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గురుకులాల సెక్రెటరీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నప్పుడు అద్దె భవనాలన్నీ ఆయన అనుచరులవే అని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అసలు గురుకులాల బాట ఎందుకు పట్టారో చెప్పాలని డిమాండ్ చేసారు. మీ కుట్రలతో విద్యార్థుల ఉసురు పోసుకోవద్దని ప్రవీణ్ కుమార్ ను హెచ్చరించారు. ప్రవీణ్ కుమార్ ను కేసీఆర్, కేటీఆర్ లు పావుగా వాడుకుంటున్నారని, పెద్ద దొర, చిన్న దొర కుట్రలకు బలి కావద్దని, ప్రభాకర్ రావు విదేశాల్లో తలదాచుకున్నట్లు ప్రవీణ్ కుమార్ ఆ పరిస్థితి వస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎంతో మంది విద్యార్థులు చనిపోయారని, కనీసం వారి గురించి వాళ్ళ కుటుంబాల గురించి పట్టించుకోలేదు, కానీ ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని, గతంలో మెస్ చార్జీలు అద్దెలు చెల్లించని వాళ్ళు ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని గురుకులాలు ఒకేచోట ఉండాలని ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రభుత్వం తీసుకొస్తుంటే బీఆర్ఎస్ ఫుడ్ పాయిజన్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. గురుకులాల్లో మేస్ చార్జీలు పెంచాము సౌకర్యాలు పెంచాము పేద వర్గాల పిల్లల భవిష్యత్తు కోసం ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తెస్తూ వారి అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న ఘటనల వెనుక ఉన్న కుట్రలను బయటకు తీసి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఫుట్పాత్ ఆక్రమణల తొలగించిన జిహెచ్ఎంసి అధికారులు

**శేరిలింగంపల్లి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కీలకమైన రహదారిలో ట్రాఫిక్కు అంతరాయం కలిగించేలా పాదచారులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్పాతులపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక అధికారులు శనివారం తొలగించారు.శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు ...హెచ్సీయూ డిపో నుంచి గుల్మోహర్ కూడలి వరకు.. సుమారు రెండు కిలోమీటర్ల మేర... ఫుట్పాతులపై ఉన్న 40కి పైగా చిరు వ్యాపారాలను అధికారులు తొలగించారు. ఇకపై రహదారుల వెంబడి ఫుట్ పాతుల మీద ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే సహించ బోమని అధికారు లు స్పష్టం చేశారు. ఇకపై ప్రతి శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ..ఫుట్పాత్ ఆక్రమణలను తొలగిస్తామని శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ వెంకటరమణ ,టీపీఎస్ రవీందర్,జి షాన్ లు తెలిపారు.

## శ్రీ చైతన్య హై స్కూల్ లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్




**మేడిపల్లి(ప్రజా జ్యోతి ) :**

పీర్జాదిగూడ కార్పొరేషన్ ఉప్పల్ డిపో పరిధిలోని శ్రీచైతన్య హై స్కూల్లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు.స్కూల్ ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక వారసత్వాన్ని రేపటి తరానికి తెలియజేయడం కోసం ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. మానవ శరీరం యంత్రం లాంటిదని, ఇంధనం లేకపోతే యం త్రం ఎలా పనిచేయ లేదో.. అలాగే మానవ శరీరం కూడా ఆహారం లేకపోతే పని చేయడం అధునిక జీవనశైలి కారణంగా ఎటువంటి ఆహారాన్ని తీసుకుంటున్నామో నియంత్రణ లేకుండా పోయిందన్నారు.ఆహారపు అలవాట్లపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించామన్నారు. ఈ వేడుకల్లో సుమారు రెండువందల మంది ఒకటవ తరగతి నుంచి తొమ్మిది వరకు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని వందరకాల ఆహార పదార్థాలను,50కి పైగా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేసి ప్రదర్శించారు. ఈ విద్యార్థులు అల్పా హారం, పండ్లు, మధ్యాహ్న భోజనం, స్వీట్లు తినుబండారాలను తీసుకొ చ్చారు.ఫుడ్ ఫెస్టివల్ను తిలకించేందుకు విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, పరిసర కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .స్కూల్ ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.మధ్యాహ్న వెజ్ బిర్యాని ప్రథమ బహుమతులు ఎన్.తరుణ్, నీరజ్ నంద, ద్వితీయ బహుమతి స్వీట్లలో నిక్రాంత్,శ్రేష్ఠ,స్నాక్స్ లో తృతీయ బహుమతి యెక్షిత్, ప్రణవిలు గెలుపొందారు. వైస్ ప్రిన్సిపాల్ సామ శోభారాణి, అభిషేక్ రెడ్డిలు ఉపాధ్యాయులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్య రంగంలో ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయం

**-జిల్లా వైద్య ఆరోగ్య అధికారి టీ. రఘునాథస్వామి**

**శామీర్ పేట్, నవంబర్ 30,(ప్రజాజ్యోతి)**



ఆరోగ్య రంగంలో ప్రజలకు వైద్యులు అందించిన సేవలు ప్రశంస నీయం అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టీ. రఘునాథ స్వామి అన్నారు. శనివారం మూడు చింతల పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీ భారత సత్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భారత సత్యనారాయణ చేసిన సేవలను కొనియాడారు. ఆరోగ్య రంగంలో ప్రజలకు అందించిన నిస్వార్థ సేవలు ప్రశంసనీయమనీ, ఆయన చేసిన పనితనం స్ఫూర్తిదాయకమని గుర్తు చేశారు.సమాజంలో మరింత సేవ చేయడానికి వీలు కల్పించేలా ఆయన అనుభవాలను ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పత్రాన్ని అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సత్యవతి, మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ దయమంతి, శ్రీ అబ్రహాం, శ్రీ కాశీరాం, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# చింతపట్లలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల బంద్



**యాచారం, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**

ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్త బంద్ కు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ కు ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చిన నేపథ్యంలో శనివారం మండల పరిధిలోని చింతపట్ల జడ్పీ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ గ్రామ కార్యదర్శి ప్రేమ్ కుమార్, ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గురుకులాల్లో విద్యాసంస్థల్లో వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలతో విద్యార్థులు మరణాలు చెందుతున్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ పరిస్థితి ఇలా ఉండగా ప్రభుత్వ విద్యాసంస్థలు పర్యవేక్షణ లేకుండా పోతున్నాయన్నారు. ప్రాముఖ్యంగా ముఖ్యమైన విద్యారంగానికే ఏడాది కాలం పాటు మంత్రి లేకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేసిందని పరిస్థితులపై సమీక్షించే పరిస్థితి కూడా లేకుండా పోయిందన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ విద్యార్థుల పక్షాన అండగా ఉంటూనే ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. బంద్ లో నాయకులు మస్కు గణేష్, కే రమేష్ తదితరులు ఉన్నారు.

# రాహుల్ ద్రవిడ్‌తో శ్రీరామ్ ఫైనాన్స్ వినూత్న ప్రచారం



**ముషీరాబాద్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :**

తమ కస్టమర్‌లతో దృఢమైన సంబంధాలను పెంపొందించుకోవడం కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ 'ఒక్కటిగా ఎదుగుదాం' పేరుతో ప్రచారాన్ని ఆవిష్కరించిందని శ్రీ రామ్ ఫైనాన్స్ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ తమ కస్టమర్లను శక్తివంతంగా చేసి వారి కలలను సాకారం చేసుకోవడానికి ఈ ప్రచారం దోహద పడుతుందన్నారు. ఈ ప్రచార చిత్రం తెలుగు వెర్షన్ కోసం అకాడమీ అవార్డు గ్రహీత గీత రచయిత కెఎస్.చంద్రబోస్ పదునైన సాహిత్యాన్ని రూపొందించారని తెలిపారు. హిందీ వెర్షన్‌కు నటుడు నసీరుద్దీన్ షా తన గాత్రాన్ని అందించగా, గీత రచయిత మధన్ కార్కీ తమిళ వెర్షన్‌కు వివిధ ప్రాంతాల్లోని ప్రేక్షకులకు మనసుకు హత్తుకునేలా సాహిత్యాన్ని రాశారని తెలిపారు.

# హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

**-శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ...**

**కూకట్ పల్లి, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :**



శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్ లో రోడ్డు నిర్మాణ పనులు పూర్తయిన శుభసందర్భంగా రాంనరేశ్ నగర్ కాలనీ వాసులు పిఎసి చైర్మన్, శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రాం నరేష్ నగర్ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, రోడ్డు పనులు పూర్తవడం చాలా సంతోషకరమైన విషయం అని, రాం నరేష్ నగర్ కాలనీ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, అదేవిధంగా కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లు త్వరలోనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కాలనీ లలో నెలకొన్న అన్ని సమస్యల ను త్వరలోనే పరిష్కరిస్తానని, సీసీ రోడ్ల ఏర్పాటు కు కృషి చేస్తానని, త్వరలోనే కాలనీ లలో పర్యటిస్తానని పేర్కొన్నారు. కాలనీల లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డ్రైనేజీ, రోడ్లు, మంచి నీరు, విద్యుత్ దీపాలు వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని తెలిపారు. కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులదరి కృషి తో ఆదర్శవంతమైన కాలనీలు గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఎల్లవేళలో మీకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుల రాజేందర్, చాట్ల రవి, వెంకటేష్ యాదవ్, సత్యనారాయణ, మహేందర్ రెడ్డి, కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ యూత్ డే గా నిర్వహిస్తున్నాం...

**-తెలంగాణ యూత్ డే గోడ పత్రికను ఆవిష్కరించిన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి....**

**కూకట్ పల్లి, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :**



తెలంగాణ జన సమితి అనుబంధ యువజన సమితి, విద్యార్థి జన సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎర్ర వీరన్న ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 3 న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో "తెలంగాణ యూత్ డే" సదస్సు గోడ పత్రికను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శేరి సతీష్ రెడ్డి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమరుల స్ఫూర్తిని మరిచి పరిపాలన చేసిందని, గత నాలుగు సంవత్సరాలుగా అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ యూత్ డే గా నిర్వహిస్తున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగుల, యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేము లేవనెత్తిన జాబ్ క్యాలెండర్ ఏర్పాటు, రెగ్యులర్‌గా ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల, మెస్ బిల్లుల పెంపు, స్కిల్ సెంటర్ల ఏర్పాటు తదితర డిమాండ్లను పట్టించుకోలేదు. కానీ 10 నెలల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వీటిని పరిష్కరించిందని తెలిపారు. గత పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను తయారు చేసిందని, కానీ ఒక లక్షా యాభైవేల ఉద్యోగాలు భర్తీ చేశామని తప్పుడు ప్రచారం చేసుకుందని అన్నారు. పది నెలల ప్రజా ప్రభుత్వంలో 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది, జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లను జారీచేస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రయివేటు, ఐటీ రంగాలలో కూడా తెలంగాణ భూమిపుత్రులకు ఉద్యోగాలు దక్కలేదని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి ఈ రంగాలలో ఉద్యోగ ఉపాధి కల్పన మీద దృష్టి సాధించిందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నిరుద్యోగులు, యువత తరపున కృతజ్ఞత తెలుపుతున్నాం" అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రాజు ముదిరాజ్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మూవీ టీమ్ కు రవీందర్ యాదవ్ అభినందనలు

**-రాకేష్ చాలా కష్టపడి పైకి వచ్చారు**

**-ఎన్నికలు ఎప్పుడు జరిగినా భారాసదే అధికారం**

**-బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి**

**శేరిలింగంపల్లి,నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ నేటివిటీ ఉట్టిపడేలా కేసీఆర్ సినిమాను తెరపైకి తీసుకు వచ్చిన జబర్దస్త్ కమెడియన్,హీరో రాకేష్ ను భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ప్రత్యేకంగా సన్మానించారు. సినిమా చూస్తున్నంత సేపు రాకేష్ అతని టీమ్ పడిన కష్టం మనకు కనిపిస్తుందన్నారు.కేసీఆర్ పాలనను సినిమాలో చూపించిన తీరు అద్భుతమని కొనియాడారు. మన ఇంట్లో పిల్లోడు లేదా మన ఊరిలో ఉండే ఓ కుర్రోడి కథలా అనిపిస్తుందని చెప్పారు. థియేటర్స్ లో సినిమా చూసిన ప్రతి ఒక్కరూ రాకేష్ సినిమాలో చూపించిన కేసీఆర్ పాలనను గుర్తు చేసుకున్నారన్నారు.అలాగే చిత్ర యూనిట్ పై ప్రశంసలు కురిపించారు. జబర్దస్త్ ద్వారా పాపులర్ అయినా రాకేష్.. రీసెంట్ గా కేసీఆర్ ( కేశవా చంద్ర రామావత్) అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు.చిన్న చిన్న స్టేజ్ షోల దగ్గర నుంచి ఇప్పుడు ఓ సినిమాకు నిర్మాతగా నటుడిగా మారి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాడని రవీందర్ యాదవ్ కొనియాడారు. తెలంగాణలో మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. రేవంత్ పాలనను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా పేదల జీవితాలను బుగ్గిపాలు చేసే నిర్ణయాలతో రోడ్డుమీద పడేసేలా వ్యవహరిస్తున్నారని చెప్పారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని,సీఎం అవుతారని రవీందర్ యాదవ్ అన్నారు.

# ముదిరాజ్ సంఘం సభ్యులందరూ ఏకతాటిపై ఉండి నూతన భవనాన్ని నిర్మించుకోవడం అభినందనీయం...

**-ముదిరాజ్ సంఘం సభ్యులకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తా....**

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**

**కూకట్ పల్లి, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లోని ఇంద్రా నగర్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ముదిరాజ్ సంఘం భవన నిర్మాణాన్ని శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ డివిజన్ లో ముదిరాజ్ సంఘ సభ్యులందరూ కలిసి కట్టుగా పట్టుదలతో భవన నిర్మాణానికి కృషి చేయడం ఆనందంగా ఉందని, ఈ మేరకు సంఘ సభ్యులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇంద్రానగర్ లో ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన కోసం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మూసాపేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బాలస్వామి, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, కోశాధికారి యు. స్వామి, సలహాదారులు బంగారయ్య, పిట్ల రాజు, రాజులు, స్వాతి ముదిరాజ్, మురళి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్జి రామకృష్ణ యాదవ్ కు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దక్కే అవకాశం

**- ఎమ్మెల్యేకు ప్రధాన అనుచరుడు, నమ్మకమైన నాయకుడిగా పేరు**

**- తప్పకుండా వైస్ చైర్మన్ పదవి వరిస్తుందని బలమైన నమ్మకం**

**- వైస్ చైర్మన్ పదవికై ఇదివరకే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వైనం**

**యాచారం, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**

మండలానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ కు ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి వరించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇబ్రహీంపట్నం మండలానికి, వైస్ చైర్మన్ పదవి యాచారం మండలానికి దక్కే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయవర్గాల ద్వారా సమాచారం తెలుస్తోంది. గజ్జి రామకృష్ణ యాదవ్ ఎమ్మెల్యేకు నమ్మకమైన నాయకుడిగా ప్రధాన అనుచరుడిగా కూడా పేరు పొందడంతో వైస్ చైర్మన్ పదవి లభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం దాదాపు ఖరారు అయినట్లు కూడా తెలుస్తుంది. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సంబంధిత శాఖ మంత్రికి, అధికారులకు ప్రతి పాదనలు పంపినట్లు ప్రచారం వెల్లడవు తుంది. అయితే రెండు మూడు రోజుల్లో నియామక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్లు విశ్వసనీ య సమాచారం. గత మూడు నెలలుగా వైస్ చైర్మన్ పదవి నిమిత్తమై విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తూనే ఉన్నారు. చైర్మన్ పదవి జనరల్ లో ఉండడం తో ఆ పదవి ఇబ్రహీం పట్నం మండలానికి ఇస్తే వైస్ చైర్మన్



పదవి పక్క మండలం యాచారానికి తప్ప కుండా వస్తుందన్న నమ్మకం తో బీసీ నాయకుడు రామకృష్ణ యాదవ్ గట్టి నమ్మకంతో ఉన్నాడు. చైర్మన్ పదవి ఒక మండలానికి ఇస్తే వైస్ చైర్మన్ పదవి మరో మండలానికి ఇవ్వడంతో న్యాయం జరుగుతుందన్న అభిప్రాయాన్ని యాచారం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా యాచారం మండలానికి రామకృష్ణ యాదవ్ కు వైస్ చైర్మన్ పదవి లభించే సూచనలు ఉన్నట్లు సీనియర్ నాయకులు భావిస్తున్నారు. రామకృష్ణ యాదవ్ వైస్ చైర్మన్ పదవి తనకే వచ్చే అవకాశం ఉన్నట్లుగా భావిస్తున్నారు.

# విద్యార్థులు సమాజ అభివృద్ధికి పాటుపడాలి

**- న్యాయవాది గౌండ్ల కృష్ణ గౌడ్**

**- శ్రీచైతన్య టెక్నో స్కూల్ లో సామాజిక అవగాహన కార్యక్రమం**

**చేవెళ్ల నవంబర్ 30(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలని న్యాయవాది కృష్ణ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో గతవారం రోజులుగా సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా డ్రాయింగ్ కాంపిటీషన్, న్యూస్ పేపర్ మేకింగ్, వివిధ రాష్ట్రాల వస్త్రాధారణ నృత్యాలు, వివిధ రాష్ట్రాల ఆహార ఆచార వ్యవహార కార్యక్రమాలు చేపట్టగా చివరి రోజు శనివారం సామాజిక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయవాది కృష్ణ గౌడ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. కృష్ణ గౌడ్ మట్లాడుతూ.. విద్యార్థులుగా సమాజంలో ఎలా మెలగాలి, సమాజం మనకేమిచ్చిందనకుండ సమాజనికి మనమే మిచ్చామని ఆలోచించాలన్నారు.. ఈ దారిలోనే సమాజానికి మదర్ థెరిస్సా కందుకూరి విరేశలింగం లూయిస్ బ్రెయిల్ సమజానికి ఎనలేని సేవ చేశారని వారిలాగే విద్యార్థులు సమాజబివృద్ధికి తోడ్పాటు



నందించాలన్నారు. ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... అబ్దుల్ కలాం మారుమూల ప్రాంతంలో ఎక్కడో పుట్టి భారతదేశానికి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా సామజిక సేవకునిగా పేరొందరన్నారు. వాళ్లని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు సమాజ సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సనా తబసుమ్, ఎజియం పల్లె వెంకట్, ప్రధానోపాధ్యాయులు రాకేష్ కుమార్, ఓన్ అంజయ్య, రాజరెడ్డి, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు.

## పర్యవేక్షణ లోపం వల్లే ఫుడ్ పాయిజన్ ఘటనలు

**-ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు రూపేందర్, వంశీ**

**-బంద్ కు సహకరించాలని కోరుతూ ప్రిన్సిపల్ కు వినతి**



**యాచారం, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**

ఫుడ్ పాయిజన్ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ లో బాగంగా శనివారం చింతుల్లలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు బంద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ నాయకులు బంద్ కు సహకరించాలని కోరుతూ ప్రభుత్వ బడిలో ప్రిన్సిపల్ కి వినతి అందజేశారు. అనంతరం డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్షులు మస్కు రూపేందర్, ఎస్ఎఫ్ఐ గ్రామ కార్యదర్శి సామర్ది వంశీ ఇతర నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను పట్టించుకునే నాధుడే కరువయ్యారని పేర్కొన్నారు. వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. పై పెచ్చు ప్రభుత్వానికి విద్యార్థుల ప్రాణాలంటే లెక్క లేదా.. అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి విద్యార్థుల సంక్షేమానికి సమస్యలు పరిష్కరించాలని కోరారు. పాఠశాలలోని విద్యార్థులకు విటమిన్లు, పోషకాలతో కూడిన పౌష్టి కాహారం కూరగాయలు, ఆహారం అందించాలని ప్రిన్సిపల్ ను కోరారు. కార్యక్రమంలో నాయకులు భగత్, రోహిత్, శరత్ అనిల్ తదితరులు ఉన్నారు.

## రైతన్నకు వెన్నుదన్నుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**-గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.భాస్కర్ చారి**



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 30( ప్రజా జ్యోతి )**

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.భాస్కర్ చారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రోజు మహబూబ్నగర్ జిల్లాలో నిర్వహించిన రైతు పండుగ సంబరాల్లో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొనడం జరిగిందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సంబరాల ప్రాంగణంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ స్టాల్ ను గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కర్ చారి పాలకవర్గ పాలకవర్గ సభ్యులతో కలిసి సందర్శించడం జరిగింది. డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మణ్, అడిషనల్ డైరెక్టర్ రవికుమార్, మల్లేశం, పద్మ హర్ష లను కలసి కోహెడ నూతన మార్కెట్ నిర్మాణం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అంజయ్య, నవరాజు, రఘుపతి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,వెంకటేష్ గుప్తాతదితరులు రైతు సంబరాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వ రైతు పండుగకు కదిలిన పుల్కల్ మండల రైతాంగం

-సదస్సుకు హాజరైన ఏ.ఓ చైతన్య
-రైతుల పండుగకు ఆహ్వానం




సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి సెప్టెంబర్ 30:

ఈ నెల 30 వ తేదీన రైతు పండుగ వేడుకల్లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా అంగరంగ వైభవంగా ప్రజా ప్రభుత్వ రైతు పండుగను నిర్వహిస్తుంది సుమారు మూడు రోజులపాటు ఈ రైతు పండుగ ఉత్సవాలు జరుగుతున్నాయి ఈ కార్యక్రమానికి పుల్కల్ మండల అగ్రికల్చర్ ఆఫీసర్ చైతన్య మండల రైతులు ఈ కార్యక్రమానికి హాజరైనారు ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతులకు ఇచ్చిన వాగ్దానాల న్నిటిని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని రేపటిలోగా రుణమాఫీ కానీ అర్హులకు అందరికీ రుణమాఫీ చేస్తామని రైతుల ప్రభుత్వమే కాంగ్రెస్ పార్టీ అని రైతుల కోసం మార్డన్ వ్యవసాయ ఉత్పత్తులను అందజేస్తామని రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రైతులకు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి పట్ల ఆనందిస్తున్నామని ఈ కార్యక్రమానికి హాజరైన పుల్కల్ మండల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పుల్కల్ మండల ఏవో చైతన్య రైతులతో పాటు హాజరైనారు.

## విద్యార్థులు అన్ని క్రీడా పోటీల్లో రాణించాలి

-కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ






మేడ్చ్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 ( ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ లోని ది ఇంగ్లీష్ స్కాలర్స్ హై స్కూల్ వారు ఇటీవల నిర్వహించిన స్పోర్ట్స్ మరియు గేమ్స్ యొక్క కార్యక్రమమ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ గారు. మాట్లాడుతూ క్రీడా పోటీ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మొమెంటోలను అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలి మరియు అదేవిధంగా అన్ని క్రీడా పోటీల్లో చురుకుగా పాల్గొని రాణించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బౌరంపేట పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, మురళి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీశైలం, మరియు స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య లెక్చరర్కు మానవత్వమే కరువైంది ఏఐఎస్ఎఫ్

శేరిలింగంపల్లి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):

మదినగూడ లో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో చదువు చెప్పే... కెమిస్ట్రీ చెప్పే.. ఫ్యాకల్టీ హరీష్ స్టూడెంట్స్ తో మిస్ బిహేవ్ చేస్తూ అమ్మాయిలతో డబల్ మీనింగ్ మాటలు మాట్లాడుతూ కొడుతూ ఫస్ట్ బెంచ్ లో కూర్చోబెట్టుకొని కింద నుంచి మినీ పైన వరకు అసభ్యంగా చూస్తూ,పెన్ను కింద పడితే బాల బాడీ పార్ట్స్ చూస్తూ, స్టూడెంట్స్ విండోస్ కర్టెన్స్ క్లోజ్ చేస్తుంటే మీకు చీకటి అంటే ఇష్టమా చీకట్లో మీరేం చేస్తారు అని అమ్మాయిలని అడుగుతాడు, ఏమన్నా అంటే ప్రాక్టికల్ మార్క్స్ అని అమ్మాయిలను బెదిరిస్తాడు అమ్మాయిలతో ఇన్స్టాగ్రామ్ లో చాట్ చేస్తూ మీకు నా మీద ఏమైనా ఫీలింగ్స్ వస్తాయా నామీద అని అడుగుతాడు ఏమన్నా అంటే నీమీద ల్యాబ్ ఫ్లాష్ లో ఆసిడ్ పో సేస్తా అని బెదిరిస్తాడు అమ్మాయిలని బాగా ఎక్కడ పడితే అక్కడ కొడతాడు అసభ్యకరంగా మాటలు మాట్లాడతాడు స్టూడెంట్స్ ఎన్నిసార్లు కంప్లైంట్ చేసినా మేనేజ్మెంట్ హరీష్ మీద ఎలాంటి యాక్షన్ తీసుకోలేదు.పేరెంట్స్ తో కలిసి మియాపూర్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్



చేయడం జరిగింది. అతని సస్పెండ్ చేయాలి. ఇప్పటికైనా ఇంకా ఎవరికి ఇలాంటి అన్యాయం జరగకూడదని ఏఐఎస్ఎఫ్ సభ్యులు శ్రీ చైతన్య యజ మాన్యానికి హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రెసిడెంట్ టి.నితీష్ కార్యదర్శి.జె ధర్మ తేజ, టి.గణేష్ సహాయ సెక్రెటరీ. చింటూ, కిరణ్ సంతు. తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కారుపై హెచ్ఆర్సీకి ఫిర్యాదు

-ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విద్యార్థుల వరస మరణాలు
-హెచ్ఆర్సీకి ఫిర్యాదు అందజేసిన విద్యార్థి నాయకులు

యాచారం నవంబర్ 30 (ప్రజాజ్యోతి):

గురుకులాలు, విద్యాసంస్థలు, వసతి గృహాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే విద్యార్థుల వరస మరణాలు సంభవించాయని విద్యార్థి నాయకులు అన్నారు. గురుకులాల్లో నాలుగు నెలలుగా శానిటేషన్ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించని కాంగ్రెస్ సర్కార్ పై విద్యార్థి నాయకులు నాయిని శరత్ ఇతరులు కలిసి శనివారం హెచ్ఆర్సీకి ఫిర్యాదు అందజేశారు. గురుకులాల్లో కొందరు విద్యార్థులు మరణించగా ఇంకొందరు అస్వస్థతకు గురి కావడం విద్యార్థులపై అశ్రద్ధతోనే అన్నారు. మరణాలకు నిర్లక్ష్యం వహించడమే కాక వారి మరణాలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గత కొంతకాలంగా గురుకులాల్లో ఎక్కడ కూడా శానిటేషన్ నిర్వహణ లోపం తలెత్తకుండా ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా శానిటేషన్ పనులు



ఏర్పడుతున్నారని అన్నారు. అయినప్పటికీ క్రమం తప్పకుండా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడంలో జాప్యం జరుగుతుందని ప్రభుత్వం వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. అబ్దుల్ కరీం, ఆంజనేయులు, రవీందర్, వెంకటేష్, గణేష్, మణికంఠ ఫిర్యాదు అందజేసిన వారిలో ఉన్నారు.

# తుంకుంటలో నేడు వీఆర్వోల ఆత్మీయ సమ్మేళనం

-వీఆర్వోల ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలి రండి
-తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటి అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు పిలుపు...



శామీర్ పేట్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి)

తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటో తేదీ(నేడు) మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీలోని మొగుళ్ల వెంకటరెడ్డి గార్డెన్ లో జరిగే వీఆర్వోల ఆత్మీయ సమ్మేళనం రాష్ట్రంలోని వీఆర్వోలు భారీగా తరలిరావాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. వీఆర్వోల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి తెలంగాణ రాష్ట్రం లోని 5139 మంది వీఆర్వోలను ఎటువంటి షరతులు లేకుండా రెవెన్యూ శాఖలో సర్దుబాటు చేయాలని "పే" ప్రొటక్షన్ "సర్వీస్" ప్రొటక్షన్ కల్పించాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటి అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు డిమాండ్ చేశారు. వీఆర్వో, వీఆర్ ఏ ల అందరిని తిరిగి ఆప్షన్ పద్దతిలో రెవెన్యూ శాఖలోకి సర్దుబాటు చేయాలనీ, కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులు కల్పించాలని ఆయన మీడియా ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు. నేడు మేడ్చల్ జిల్లా షామీర్పేట్ మండలం తూంకుంట మున్సిపాలిటీలోనీ మొగుళ్ళ వెంకటరెడ్డి గార్డెన్ లో ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు జరిగే వీఆర్వోల ఈ బహిరంగ సభను వీఆర్వోలు విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.ఈ ఆత్మీయ సమ్మేళనం , చైర్మన్ వి. లచ్చిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కేతావత్ రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తహసిల్దార్ల సంఘం అధ్యక్షుడు శ్రీ సింగారం రాములు, తహసిల్దార్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రమేష్ పాక, శ్రీ పూల్ సింగ్ చౌహాన్, శ్రీమతి పొడపంగి రాధ, వీఆర్ఏల సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు హాజరవుతున్నారన్నారు.

# హైదరాబాద్ ఇబ్రహీంపట్నంలోని విశ్వేశ్వరయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ

హైదరాబాద్ ఇబ్రహీంపట్నంలోని విశ్వేశ్వరయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 21st సెంచరీ అకాడమీ సహకారంతో వింగ్స్ మీడియా మరియు మీడియా గ్రూప్‌తో కలిసి "మొదటి ప్రయత్నం లో సివిల్ సర్వీసెస్ సాధించడం ఎలా "అనే అంశంపై సెమినార్ నిర్వహించబడింది."మెరిట్ సాధించడానికి ఎలాంటి సరిహద్దులు ఉండవు " అని 21st సెంచరీ అకాడమీ చైర్మన్ శ్రీ కృష్ణ ప్రదీప్ అన్నారు. తెలంగాణ ఐఏఎస్ అధికారిణి శ్రీమతి స్మిత సబర్వాల్ గురించి ఉదాహరణగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయంలో 10 ఏళ్లపాటు సేవలందించిన ఏకైక మహిళా అధికారిణిగా నిలిచారని ఆయన చెప్పారు సమాజానికి ఆమె చేసిన విశేషమైన సేవలను కొనియాడుతూ , ప్రజలకు సేవ చేయడానికి ఆమె తన స్వంత తెలివిని ఎలా ఉపయోగించారో విద్యార్థులకు వివరిస్తూ ,ఇదంతా ఐఏఎస్ సాధించడం ద్వారా తనకి ఒచ్చిన అధికారం తో సాధ్యం అయిందని విద్యార్థులకు చెప్పారు. 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ యూపీఎస్సీ పరీక్షల్లో ప్రాథమిక పాఠశాల ప్రశ్నలు ఉంటాయని ,క్లిష్టమైన ప్రశ్నలతో కూడుకున్నదనే అపోహను తొలగించాలని విద్యార్థులకు వివరిస్తూ, ప్రిపరేషన్ కోసం పుస్తకాల ఉపయోగ పదతాయని చెప్పారు. కళాశాల చైర్మన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అవకాశాలు వచ్చినప్పుడు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ ,21st సెంచరీ అకాడమీ సహకారంతో సివిల్ ఆస్పిరెంట్స్ క్లబ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించాడు. కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, టీపీఓ డాక్టర్ జయప్రకాష్, వింగ్స్ మీడియా అండ్ జీ5 మీడియా గ్రూప్ డైరెక్టర్ గిరి ప్రకాష్, గీతా అడ్వర్టైజింగ్ ఎండీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# కామ్రేడ్ ఎన్.బాల మల్లేష్ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

**- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి**

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 30(ప్రజాజ్యోతి)**

భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎన్.బాల మల్లేష్ గుండెపోటుతో మృతి చెందడం వామపక్ష ఉద్యమాలకు,సిపిఐ పార్టీకి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.సిపిఐ పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ హైదరాబాద్ యాప్రాల్ లోని శనివారం ఒక్కసారిగా కుప్పకూలి పోయారు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి బాల మల్లేష్ అలుపెరుగని పోరాటాలు చేశారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఆయన ఎన్నో బాధ్యతలు నిర్వర్తించి సిపిఐ పార్టీకి సేవలం దించారు అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అలు పెరుగని పోరాటాలు చేశారని, గూడు లేని నిరుపేదల ందరికీ సొంత గూడు కల్పించేందుకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పేదల ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహించి, వేలాదిమంది నిరుపేదలకు పట్టాలు ఇప్పించిన ఘనత కామ్రేడ్ బాల మల్లేష్ కే దక్కుతుందన్నారు. ఆయన మృతి జీర్ణించు కోలేనిదని, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యంగా జీవించిన కామ్రేడ్ బాల మల్లేష్ భౌతికంగా మనందరినీ వీడి దివికేగిన పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అన్నారు. ఆయన మృతికి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ఆందోజు రవీంద్ర చారి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# ప్రయాణికులకు ఆటోలో సురక్షితంగా ప్రయాణం

**- జగిత్యాల పట్టణంలోని 1500 ఆటోలకి కోడ్ తో అనుసంధానం**

**- ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పరిమితి లోపు ప్రయాణికులను ఎక్కించుకోవాలి**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

**జగిత్యాల బ్యూరో ప్రజా జ్యోతి:**

ప్రయాణికుల సురక్షిత, భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆటో రిక్షాల సర్వీసెస్ వాహన యాజమాన్యం నుండి అవసరమైన డాక్యుమెంట్లు,సమాచారం సేకరించి డిజిటలైజ్ చేసిన తర్వాత క్రోడీకరించిన సమాచారంను MY AUTO IS SAFE అప్ క్యూ ఆర్ కోడ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ జిల్లా పోలీస్ గ్రౌండ్ లో ఈరోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జగిత్యాల పట్టణంలో సుమారు 1500 ఆటో లకు (ఆటో ముందు, వెనక, డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణికులకు కనిపించే విధంగా) స్టిక్కరింగ్ చేయడం జరిగిందని రాబోవు కాలంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఆటోకు కూడా ఈ స్టిక్కరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రయాణికులు ఎవరైనా ఆటోలో ప్రయాణించే ముందు మొదటగా ఆ ఆటోకు "MY AUTO IS SAFE " అనే స్టిక్కరింగ్ ఉందా అని గమనించాలని అన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ఆటో డ్రైవర్ మీతో అసభ్యంగా ప్రవర్తించిన, దురుసుగా మాట్లాడిన, మరేయితర సమస్యలు ఎదుర్కొన్న మీరు ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ సీట్ వెనకాల గల కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే అట్టి ఆటో డ్రైవర్ కు సంబంధించిన పూర్తి సమాచారం మీ మొబైల్ నందు కనిపిస్తుంది వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్,ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది వారు వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందవేయడంతో వెంటనే స్పందించి వాహనం యొక్క లైవ్ లొకేషన్ కి చేరుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు "MY AUTO IS SAFE " స్టిక్కరింగ్ పోస్టర్ ను రిలీజ్ చేస్తూ, ఆటో డ్రైవర్లకు అందించడం జరిగింది. ఎస్పీగారు స్వయంగా ఆటో లో కూర్చొని కోడ్ ను స్కాన్ చేసిన అనంతరం వివరాలను తెలియజేశారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించిన,ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్,హిట్ అండ్ రన్ చేసిన ఈ అప్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చు అన్నారు.ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు అని పరిమితి మించి ఎక్కించుకుంటే చర్యలు తీసుకుంటాం అన్నారు.మద్యం తాగి వాహనాలు నడపడం నేరం అని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు పడితే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చెస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్,శ్రీనివాస్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, రూరల్ సీఐ కృష్ణ రెడ్డి,QR CODE అప్ రుపకర్త రమేష్ రెడ్డి , వేణు, ట్రాఫిక్ ఎస్. ఐ మల్లేశం, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు,ఓనర్స్ పాల్గొన్నారు..

# ఇంటి స్థలం విషయంలో గొడవపడిన కుటుంబ సభ్యులు

**-సొంత అన్న కొడుకు బాబాయ్ మధ్య ఘర్షణ**

**మొయినాబాద్ నవంబర్ 30 (ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మండల పరిధిలోని హిమయత్ నగర్ గ్రామ కార్యదర్శి మరియు కారోబార్ పిర్యాదుదారుని ఇంటికి వెళ్లి ఇంటి నిర్మాణం ఆపండి అని కోరగా, ఎవరి ఫిర్యాదు మేరకు మీరు మా ఇంటికి వచ్చి ఆపమని అడుగుతున్నారు, అని ఫిర్యాదు దారుడు వారిని ప్రశ్నించగా, వారు మీ బాబాయి అయిన మాణిక్యం అని తెలిపినారు. వెంటనే ఫిర్యాదుదారుడు మరియు అతని బాబాయి అయిన దర్శన్ గ్రామ పంచాయతీ దగ్గరికి వెళ్లగా, అట్టి సమయంలో ఫిర్యాదుదారుడు బాబాయి అయిన మాణిక్యం అక్కడే బైక్ పై కూర్చుని ఉన్నాడు,అతడిని చూసి ఫిర్యాదుదారుని బాబాయి దర్శన్, మాణిక్యంతో ఇలా ఎందుకు చేస్తున్నావు అని అడగగా, ఏం చేసుకుంటారో చేసుకోండి అని ఫిర్యాదుదారుని మరియు అతని బాబాయ్ ని, అసభ్య పదజాలంతో దూషించి, పక్కనే ఉన్న రాయితో ఫిర్యాదుదారుని కొట్టగా అతని ఎడమ చేయికి మరియు ఎడమ కాలుకి రక్త గాయాలు అయినాయి, పై విషయం పై ఫిర్యాదురుడు ఈరోజు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది. గతంలో వారి నలుగురు అన్నదమ్ముల మధ్య గ్రామకంఠం కింద ఇళ్ల స్థలాలు పెద్దల సమక్షంలో పంపకాలు జరిగినాయి అని ఫిర్యాదుదారుడు తెలిపినాడు, వారికి వచ్చిన ఇళ్ల స్థలాన్ని అతని బాబాయ్ అక్రమంగా లాక్కోవాలని ప్రయత్నిస్తున్నాడు అని ఫిర్యాదు దారుడు పేర్కొన్నాడు. పై విషయంలో పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గొర్రెల మంద పైకి దూసుకెళ్లిన ట్రాక్టర్



**రాయపోల్/ దౌల్తాబాద్ నవంబర్ 30 ప్రజా జ్యోతి**

అజాగ్రత్తగా అతివేగంగా గొర్రెల మందపైకి దూసుకెళ్లిన ట్రాక్టర్ గొర్రెలను ఢీకొట్టగా 18 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం దౌల్తాబాద్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితులు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గొల్ల పుష్ప-శ్రీనివాస్ దంపతులు గొర్రె కాపరులుగా గొర్లు మేకలను పోషించుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ప్రతిరోజు లాగే శనివారం ఉదయం గొర్రెలను మేత కోసం అడవి ప్రాంతానికి తీసుకెళ్లారు. సాయంత్రం తిరిగి ఇంటికి తీసుకువచ్చే క్రమంలో పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. అజాగ్రత్తగా అతివేగంగా వచ్చిన ఒక ట్రాక్టర్ గొర్రెల మందపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో గొర్రెల మందలో ఉన్న 18 గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. ఇది చూసి పొట్టకూటి కోసం జీవనాధారంగా గొర్ల కాపరులుగా వాటిని పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నామని, అలాంటి గొర్ల మందపై ట్రాక్టర్ దూసుకొచ్చి ఇన్ని గొర్రెలు చనిపోవడం జీర్ణించుకోలేకపోతున్నామన్నారు.ఈ ప్రమాదంలో సుమారు రెండు లక్షల రూపాయల మేర నష్టం జరిగినట్లు బాధితుడు శ్రీనివాస్ బోరున విలపించారు. మాకు న్యాయం జరిగేలా చూడాలని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి చేరుకున్న దౌల్తాబాద్ పోలీసులు విచారణ చేపట్టారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ను సందర్శించిన

-మండల విద్యాధికారి గజ్జల కనకరాజు



రాయపోల్/ దౌల్తాబాద్ నవంబర్ 30 ప్రజా జ్యోతి

మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో డిసెంబర్ 4న నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని దౌల్తాబాద్ మండల విద్యాశాఖ అధికారి గజ్జల కనకరాజు అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో డిసెంబర్ 4న జరగబోయే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష నిర్వహణకు తగు సూచనలు చేయడం జరిగిందన్నారు. ప్రాథమిక స్థాయిలో మూడవ తరగతి, ఉన్నత పాఠశాలలో 6 వ, 9 వ తరగతిలకు సంబంధించి విద్యా ప్రమాణాలను పరిశీలించడానికి ఈ సర్వేను నిర్వహించడం జరుగుతుంది. మండలం లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని సూచించారు. పరీక్ష నిర్వహించడానికి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సంజీవ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



చేర్యాల ప్రజాజ్యోతి :

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మెరుగు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల చేపట్టినటువంటి బంద్ విజయవంతం జరిగిందని వారు తెలిపారు దాని అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నెలరోజులు నుంచి రోజుకు ఒక పాఠశాలలో రోజుకొక హాస్టల్లో గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్నారని అలాగే ఇద్దరు ముగ్గురు విద్యార్థులు మరణించారని వారు తెలియజేశరు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఫుడ్ పాయిజన్ అయితున్న ఇప్పటికి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని వారు అన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లును విడుదల చేయాలని వారు కోరారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే నాణ్యమైన భోజనం అందించక పోయినా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మైసమ్మ పెల్లి రాహుల్ రవితేజ పుర్మ రాకేష్ రెడ్డి.

# నేడు జరిగే మాలల సింహ గర్జన ను విజయవంతం చేయాలి

-మాలల ఐక్యత హక్కుల కోసం సింహ గర్జన

రాయపోల్ నవంబర్ 30 ప్రజా జ్యోతి



హైదరాబాద్‌లో జరగనున్న మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని తెలంగాణ మాల మహానాడు దౌల్తాబాద్ మండల అధ్యక్షులు బొల్లం రాజేష్, రాయపోల్ మండల నాయకులు దాతర్ పల్లి భాస్కర్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం ఆరెపల్లి, దౌల్తాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలల గుర్తింపు కోసమే జాతిని ఏకం చేస్తున్నామని మాలల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది మాలలు ఉన్నారు. ఇకనైనా మాలలు ముసుగు వేసుకుని ఇంట్లో కూర్చోకుండా బయటికి రావాలని పిలుపు నిచ్చారు. అన్నీ కులాల వారు సమావేశాలు నిర్వహించుకుంటారని అలాంటప్పుడు మాలలు సమావేశం జరుపుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. మేము వేరే కులాల గురించి మాట్లాడట్లేమని మా ఆత్మ గౌరవం కోసం పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. తక్కువ సంఖ్యలో ఉన్న మాలలు దోచుకుంటున్నారని,ప్రభుత్వ ఉద్యోగాల్లో పోస్ట్?లు వారికే వస్తున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.సుప్రీంకోర్టు తీర్పు మాలలకే కాదు మాదిగలు, ఎస్టీలకు కూడా వ్యరేతికంగా ఉందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు కుల వివక్ష లేదనే భావన కలిగించేలా ఉందని పేర్కొన్నారు. కుల వివక్ష, ఆర్థిక వెనుకబాటు ఒక్కటి కాదని రాజ్యాంగంలో అంబేద్కర్ స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. మేం ఎవరికీ వ్యతిరేకం కాదని,రాజ్యాంగాన్ని కాపాడాలనే మా పోరాటమని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా కుల వివక్ష లేదని ఏ ఒక్కరైనా చెప్పగలరా అని ప్రశ్నించారు.ఎస్సీ, ఎస్టీల్లో కుట్రలు ఉన్నాయి.అలాంటి కుట్రలు మాలల్లో ఉండొద్దు అనేది మా లక్ష్యమన్నారు.జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని ఎక్కడ లేదని, దళితుల్లో విభజన తెచ్చే ప్రయత్నాలు చేయొద్దని కోరారు. మా మాల జాతి ఐక్యత కోసమే 2024, డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మాలల సింహగర్జన సభ నిర్వహిస్తున్నామని ఈ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు సంఘం నాయకులు ఇంద్రాల పరశురాం, లక్ష్మణ్, నరేష్, సత్యం, చక్రి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్లో నాణ్యమైన భోజనం అందించాలి

చేర్యాల ప్రజాజ్యోతి



అఖిల భారత విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన భోజనం లేకపోవడం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కలుషిత ఆహారాన్ని తినడం వల్ల అనేక మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురై పదుల సంఖ్యలో విద్యార్థులు మరణించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోవడం వల్ల అదే విధంగా సాంఘిక సంక్షేమ పాఠశాలలు కళాశాలలు హాస్టల్లో సరైన వసతులు లేక ఆరుబయటే వండుతుంటే ఆహారం కలుస్తాం అవుతుందని వెంటనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టల్లో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన భోజనాన్ని అందించి విద్యార్థుల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలిపారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని ఫుడ్ పాయిజన్ కు గురై మరణించిన విద్యార్థులకు వారి కుటుంబాలకు న్యాయం చేసి ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు . కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

చేర్యాల ప్రజాజ్యోతి :

నేడు రేపు గజ్వేల్ పట్టణం లో జరిగే సిపిఎం జిల్లా 3వ మహసభలను జయప్రదం చేయాలని సీపీఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ పిలుపు నిచ్చారు మహా సభ లను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండలంలోని శబాష్ గూడెం, నాగపురి, పెద్దరాజుపేట, పోతిరెడ్డిపల్లి, కడవేరుగు తదితర గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి, కరపత్రాలు అవిష్కరణ చేసిన ఆనంతరం అరుణ్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాల నుండి జిల్లాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజల కోసం నిర్వహించిన ప్రజా ఉద్యమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగిన పోరాటాలను స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను 1,2 తేదీలలో గజ్వేల్ పట్టణంలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలలో చర్చించనున్నారని ఆయన తెలిపారు, కేంద్రంలో ఉన్న బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ప్రపంచీకరణ సరళీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేస్తుందని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటు బాలాజీ కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పుతోందని మండిపడ్డారు మరోవైపు మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశంలో మత ఘర్షణలు సృష్టిస్తూ ప్రజల ఐక్యతకు విగాథం కలిగిస్తుందని తీవ్రంగా ధ్వజమెత్తారు క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గుర్తించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజా ఉద్యమాలను రూపకల్పన చేసేందుకు మహాసభలు జరగబోతున్నాయని పేర్కొన్నారు, ఈ మహాసభల్లో జిల్లా సమగ్రా భివృద్ధికి పలు తీర్మానాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు, సిపిఎం జిల్లా మహాసభల జయప్రదానికీ జిల్లాలోని , కార్మిక, కర్షక, విద్యార్థి ని, విద్యార్థులు, మేదావులు, అందరు ,అన్ని వర్గాల ప్రజలు పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు, ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు నాగపూరి కనకయ్య,మోకు ఇంద్రం, పార్టీ సీనియర్ నాయకుల మొకు దేవేందర్ రెడ్డీ,పార్టీ వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు దండ్ల రమేష్, గందాళ బాలు, దాసరి కనకయ్య, బొడ్డు ప్రకాష్, బండకింది సంపత్, కొమురయ్య, గర్నేపల్లి చెంద్రం, కత్తుల నర్సింహరెడ్డి, నర్సింహులు, జిడాల చంద్రయ్య, మర్యల సత్తయ్య, ఆరుట్ల మల్లేశం, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డీ, సీఐటీయూ నాయకులు శ్వమైర్, రవి, కనకయ్య,రాజు, సత్తయ్య , రాములు, సురేష్ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల బిడ్డగా డివిజన్ కోసం కృషి చేస్తా జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**చేర్యాల ప్రజాజ్యోతి :**

పదవులతో సంబంధం లేకుండా ఈ ప్రాంత బిడ్డగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం లోపబుయిష్టంగా అశాస్త్రీయంగా చేర్యాల ప్రాంతాన్ని చిందరవందర చేయడం వల్ల ఏర్పడిన నష్టాన్ని సరిచేస్తూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ఈ ప్రాంత బిడ్డగా తన వంతు కృషిని తప్పకుండా చేస్తానని ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి ని ఒప్పించి మెప్పించి చేర్యాల డివిజన్ తీసుకొచ్చి చేర్యాల ప్రాంత ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష కళ ను నెరవేర్చడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజారు వద్ద జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాసంకల్ప దీక్షకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంతానికి ఎంతో ఘన చరిత్ర ఉందని, అలాంటి చరిత్ర మరుగున పడిపోవడానికి ముఖ్య కారణం డీ లిమిటేషన్ లో నియోజకవర్గాన్ని విచ్చిన్నం కావడానికి ప్రధాన కారణం అప్పటి ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీ వినోద్ కుమార్ వీరిద్దరూ డి లిమిటేషన్ కమిటీలో రాష్ట్రం నుండి సభ్యులుగా ఉండి వారి స్వార్థ రాజకీయం కోసం ఈ నియోజకవర్గాన్ని ముక్కలుగా చేసి ఈ ప్రాంత అభివృద్ధి కాకుండా అడ్డుకున్న చరిత్ర వారిదని అన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలలో చేర్యాల, కొమరవెల్లి, మద్దూరు, దూళ్మిట్ట ప్రాంతాలను సిద్దిపేటలో కలుపుకొని హరీష్ రావు ఇక్కడి సంపదను, నీళ్లను, నిధులను తన ప్రాంతానికి ఎత్తుకెళ్లారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేర్యాలను డివిజన్ ఏర్పాటు చేయాలని అనేక ఉద్యమాలు చేశామన్నారు. ఎన్నికలకు ముందు జనగామ లో జరిగిన బహిరంగ సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేర్యాల డివిజన్ ప్రస్తావన తీసుకువచ్చారని కచ్చితంగా రానున్న రోజుల్లో సబ్బండ వర్గాల మద్దతుతో చేర్యాల డివిజన్ తోపాటు నియోజకవర్గ ఏర్పాటుకు కృషి చేస్తానని మాట ఇచ్చారు. 8 సంవత్సరాలు ఈ ప్రాంతం నుండి ఎమ్మెల్సీ గా ఉన్న పల్ల రాజేశ్వర్ రెడ్డి నాది ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితంగా ఉన్న వ్యక్తిగా ఈ ప్రాంత ప్రజల ఉద్యమం పట్ల రెవెన్యూ డివిజన్ అంశం పట్ల ఏనాడు పట్టించుకోని నేటి ఎమ్మెల్యే నేడు రెవెన్యూ డివిజన్ విషయంలో ము చిలక పలుకులు పలుకుతున్నారని నీ మాటలు చూస్తే ఈ ప్రాంత ప్రజలను అవమానపరిచినట్లేనని పల్లా, ముత్తిరెడ్డి ఈ ప్రాంతం వారైతే ఎప్పుడో డివిజన్ తీసుకొచ్చేవారని ప్రాంతీయతరులు కాబట్టే ఈ ప్రాంత వింత విచ్చిన్నమైనా మౌనంగానే ఉండి చీరాల ప్రాంతానికి ద్రోహం చేశారని విమర్శించారు. ఈ ప్రజా సంకల్ప దీక్షకు అధ్యక్షత వహించిన డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ మాట్లాడుతూ.. సాధన అంశము రెవెన్యూ డివిజన్ సాధన అంశం కాకుండా రాజకీయ నినాదం కాకుండా ప్రజల నినాదమని ప్రభుత్వానికి తెలియజేయడానికే



ప్రజాసంకల్ప దీక్ష ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ఇదే పట్టుదల తోటి డివిజన్ వచ్చేంతవరకు జేఏసీ ఇచ్చిన ప్రతి పిలుపుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గిరికొండల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా-వెంకట చారి, పుర్మ ఆగం రెడ్డి, కామిడి జీవన్ రెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, దాసరి కళావతి, కొమ్ము నర్సింగరావు, చింతా భూమేశ్వర్, మెరుగు కృష్ణ, కొమ్ము రవి, కోల సాయిలు, మల్లిగారి యాదయ్య, బుట్టి సత్యనారాయణ, మెరుగు శ్రీనివాస్, మేక మల్లేశం, చెరుకు రమణారెడ్డి, చేటుకూరి కమలాకర్, ఎస్ వీ శ్రీకాంత్, బస్వగళ్ల సిద్దయ్య, ఆడెపు చంద్రయ్య, సుందరగిరి భాస్కర్, పాకాల వెంకన్న, రామడుగు బాల్ రాజు, సీ. హెచ్ కృష్ణాజీ, ఆది శ్రీనివాస్, పందిళ్ల నరసయ్య, టివి నారాయణ, చందా శ్రీకాంత్, బుట్టి భిక్షపతి, ముంజే మల్లేశం, మంచాల చిరంజీవులు, గద్దల మహేందర్, ఈరి భూమయ్య, అందె నాని బాబు, ఎండీ. జహురద్దీన్, అంబటి అంజయ్య, అవుశర్ల యాదయ్య, దాసరి శ్రీకాంత్, రామగళ్ల నరేష్, పాల లక్ష్మి నారాయణ, పాకాల ఇసాక్, వంగ జయ, తోళ్ల రాజేశ్వరి, సందిటి లక్ష్మి, రేకులపల్లి విజయ, చల్ల లత రెడ్డి, లలిత, ఎండి రేష్మ, చెవిటి లింగం, ఆడెపు నరేందర్, తుమ్మలపల్లి లీల సంజీవులు, ముస్త్యాల తార-యాదగిరి, పందిళ్ల నర్సయ్య, జంగిలి యాదగిరి, తాళ్లపల్లి రమేష్, పిల్లి చంద్రం, టీవీ నారాయణ, కరెడ్ల రఘుపతి రెడ్డి, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నర్సింహా చారి, రాగుల శ్రీనివాస్ రెడ్డి, శ్రీ రాం మల్లేశం, పోతుగంటి ప్రసాద్, సనవాల ప్రసాద్, ఆరుట్ల వినిత్, మిట్టపల్లి నర్సిరెడ్డి, బండి శ్రీనివాస్, బత్తిని నర్సింహులు, బైరగోని భాను, బండారి కనకయ్య, వంగ కృష్ణా రెడ్డి, జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, కర్క తిరుపతి రెడ్డి, సింగపాక కుమార్, కాశెట్టి ఉపేందర్, ఆరే సాయిలు, సూర సంపత్, ఎండి .ముకీం, బడేమియా, మల్లిగారి నర్సింహులు, పచ్చిమడ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో విద్యార్థుల ఉద్యమం ఆపలేరు

- గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం
- సంవత్సరం గడవక ముందే 51 మంది విద్యార్థుల పోయినా ప్రాణాలు
- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయి గణేష్

**పరిగి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):**

ఏబీవీపీ పరిగి శాఖ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయి గణేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుతుందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని, కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారని అన్నారు. మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ జరిగి ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురి అవుతున్నారని, ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారని వారు మృత్యుని జయించి బతికారు అని అన్నారు. ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుందని మధ్యానికి మంత్రి వున్నారు కాని విద్యకు మంత్రి లేరని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారు, ఎక్కడైనా



ఏమైనా సంఘటన అధికారులు అస్సలు స్పందించడం లేదు, అంటే ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు అన్నారు. అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎక్కడ పడ్డా గొంగడి అక్కడే ఉన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుంది, సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ రిపేర్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వికారాబాద్ జిల్లా కన్వినర్ హరీష్ రావు,పరిగి నగర కార్యదర్శి ఎన్.గణేష్ నాయక్, సంయుక్త కార్యదర్శిలు ప్రశాంత్, ప్రవీణ్, మహిళా కన్వీనర్ గాయత్రి, సంతోషా, హాస్టల్ కన్వీనర్లు ధనరాజ్,సాయి విశ్వనాథ్, సోషల్ మీడియా రఘు, మహేష్, ఖేల్ కన్వినర్ ఎన్. మహేష్ రాథోడ్, అరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తాం

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

మలిదశ తెలంగాణ ఉద్యమ అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15 వ వర్ధంతిని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించ తలపెట్టామని తెలంగాణ పోలీస్ ఫోరం అధ్యక్షులు గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. పోలీస్ కృష్ణయ్య వర్ధంతి సందర్భంగా సిద్దిపేట అమరవీరుల స్థూపం నుండి పురవీధుల గుండా పోలీస్ కిష్టయ్య విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోలీస్ కృష్ణయ్య కలలు అన్న తెలంగాణ ప్రజా పాలన కాంగ్రెస్ పాలనలో సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి నరసింహులు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక దీపోత్సవం



**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం వైశ్యభవనములో ఘనంగా కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి తడక లింగమూర్తి గుప్త , రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ టూరిజం వైస్ చైర్మన్ మంచాల అంజనేయులు గుప్త , ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఉప్పల నాగరాజు కోశాధికారి తేరాల శ్రీనివాస్ , పి ఆర్ ఓ శేరి బాలనారాయణ ఉప కార్యదర్శి పెద్ది రమేష్ యువజన విభాగము ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ ఉప్పల నర్సింహులు పడకంటి ఉమాపతి కాపర్తి చంద్ర నారాయణ జైన ప్రభాకర్, కందుకూరి కృష్ణమూర్తి ,చిగుళ్ళపల్లి పరమేశ్వర్ ,నీల బాలరాజు ఉప్పల సూర్యనారాయణ యాంసాని పాండు తదితరులు పాల్గొన్నారు

## సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు



**యాలాల్ నవంబర్ 30 ప్రయాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కను హైదరాబాదులో యాలాల మండల సీనియర్ నాయకులు బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, అక్కంపల్లి మాజీ తాజా సర్పంచ్ లక్ష్మీ నారాయణ స్థానిక శాసనసభ్యులు మనోహర్ రెడ్డితో కలిసి మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు. మండల అభివృద్ధిపై చర్చించి మండలానికి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి అన్ని విధాలుగా మండలాభివృద్ధికి సహకరిస్తారని హామీ ఇచ్చారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కేసులే

**-ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు**

**తాండూర్ నవంబర్ 30(ప్రజా జ్యోతి :**

తాండూర్ హైదరాబాద్ ప్రధాన రోడ్డు నుంచి కోకట్ వెళ్ళే మార్గంలో ఇద్దరు వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తుండగా ఎక్సైజ్ శాఖ అధికారులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. తాండూర్ ఎక్సైజ్ పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం ఎక్సైజ్ శాఖ వికారాబాద్ జిల్లా డీపీఈఓ విజయ భాస్కర్ గౌడ్ ఆదేశాల మేరకు డీటీఫ్ వికారాబాద్ ప్రత్యేక బృందం కోకట్ నుండి తాండూరు వెళ్లే రోడ్డులో రూట్ వాచ్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు తాండూర్ పట్టణానికి చెందిన మహమ్మద్ హుసేన్ తండ్రి అజీజ్ ,ఇమ్రాన్ చందన కేరి తండ్రి మహబూబ్ బేగ్ మియా లు బహిరంగంగా ప్రదేశంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా మద్యం సేవిస్తూ కనిపించారని చెప్పారు. గమనించిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని బహిరంగంగా మద్యం సేవించడం చట్టరీత్యా నేరం అని తెలిపి వారి ఇరువురిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామని చెప్పారు. తదుపరి తాండూర్ మున్సిఫ్ కోర్ట్ న్యాయమూర్తి ముందు హాజరు పరుచడంతో కేసును పరిశీలించిన న్యాయమూర్తి ఇద్దరు వ్యక్తులపై ఒక్కొక్కరికి రూ 1000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని వెల్లడించారు. ఈ విధంగా బహిరంగ ప్రదేశాల్లో ఎవ్వరైనా సరే మద్యం సేవించిన వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని హెచ్చరించారు.

# ఎస్ఎఫ్ఐ విద్యాసంస్థల బంద్ విజయవంతం

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సి. అనిల్**

**కొడంగల్ నవంబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్ :**



ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మధ్యాహ్న భోజన పథకానికి అధిక నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ బంద్ పిలుపుమేరకు కొడంగల్ పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో బంద్ నిర్వహించ దం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సి. అనిల్ అన్నారు. కోడంగల్ పట్టణంలో పాఠశాలల బంద్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సి అనిల్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో అనేకమంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో ఆస్పత్రుల పాలై అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని, కొంతమంది విద్యార్థులు మరణించడం జరుగుతుందన్నారు. ఈ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహిం చాలన్నారు. వంట కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడం వల్ల వారు నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించడం లేదన్నారు. మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించకపోవడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికులకు సరైనటువంటి వేతనాలు ఇవ్వక పోవడంతో వంట గదులలో స్టోర్ రూమ్ లలో సరైనటువంటి పరిశుభ్రత పాటించ కపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇలాంటి అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వము స్పందించి మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ డివిజన్ కమిటీ సభ్యులు నాగేష్. మహేష్. రాకేష్. శివ. భాను తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి




**కొడంగల్ నవంబర్ 30 ప్రజాజ్యోతి న్యూస్:**



పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మండల తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో ఉష్కశ్రీ, ఎస్సై సత్యనారాయణ లు అన్నారు, శనివారం మండల పరిధిలోని పోచమ్మ తండా గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు అధికారులు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు, ప్రజలు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు, కుల వివక్ష లేకుండా గ్రామంలో అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు, అంటరానితనం అమానుషమైన చర్యలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు, హక్కులకు ఎలాంటి భంగం కలిగిన చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు,అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు దాటిన తరువాతే వివాహాలు జరిపించాలని, నిబంధనలకు విరుద్ధంగా వివాహాలు జరిపించాలని చూస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. 2006 బాల్యవివాహాల నిషేధ చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో వార్డెన్ హనుమంత్ రెడ్డి. మాజీ సర్పంచ్ శంకర్ నాయక్. ఆర్ఐ రాఘవేందర్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెను ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలి

**-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అధికారులు**



**తాండూర్ నవంబర్ 30 ప్రజా జ్యోతి :**

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనంలో ఏ మాత్రం నాణ్యత లోపించినా చర్యలు తప్పవని తాండూర్ తాహసిల్దార్ తారాసింగ్ హెచ్చరించారు. శనివారం రోజు తాండూరు మండలం మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన తాసిల్దార్ తారా సింగ్, ఎంపీడీవో విశ్వ ప్రసాద్, కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి లు విద్యార్థులతో పాటు మధ్యాహ్నం భోజనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం ను విద్యా శాఖ సూచించిన విదంగా మెనూ ప్రకారం అందించాలని సూచించారు. అదేవిధంగా కూరగాయలు, పప్పు, అన్నం సిద్ధం చేసే సమయంలో జాగ్రత్తలుతీసుకోవాలన్నారు. నాసి రకంగా భోజనం తయారు చేయడం తోనే ఫుడ్ పాయిజన్ కు దారి తీస్తుందన్నారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలానికి రెండు కోట్ల 75 లక్షలు నిధులు మంజూరు

**-ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**

**బషీరాబాద్ నవంబర్ 30 ప్రజా జ్యోతి**



2024-25 సంవత్సరానికి గాను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా బషీరాబాద్ మండలానికి రెండు కోట్ల 75 లక్షల రూపాయలు మంజూరైనట్లు, ఇట్టి నిధులు గ్రామాల్లో ప్రజల అవసరాలను బట్టి నాణ్యమైన సిసి రోడ్డు పనులకు ఉపయోగించు కోవాలని ప్రజా ప్రభుత్వం ఏడాది పాలన విజయ యోత్సవాల్లో భాగంగా డిసెంబర్ మూడో తారీఖు నాడు బషీరాబాద్ మండలంలో పలు గ్రామాలను పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండించి అంగన్వాడి

**మోమిన్ పేట్ నవంబర్ 30 (ప్రజా జ్యోతి)**

మోమిన్ పేట మండల కేంద్రంలో గల అగ్రాధికలన్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన వైద్యాధికారి సుజల. పాఠశాల ఆవరణ ను పరిశీలించారు మధ్యాన్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని హెచ్ఎం కుచూచించారు వంట సామాగ్రిని వంట గది నీ పరిశీలించి వంట మనుషులకు హెల్త్ స్క్రీనింగ్ పరీక్ష లు కొరకు బ్లడ్ శాంపిల్స్ కలెక్ట్ చేశారు చేయడం జరిగింది అవసరం అయినా వారికి మెడిసిన్స్ అంద జేశారు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరం అని విద్యార్థులకు సూచించారు ఈ కార్య క్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల సమయంలో సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**-సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్ష,,,!!**



శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 30

శివ్వంపేట మండల వనరుల కేంద్రం వద్ద మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో వారు వారి ఉద్యాగాలను క్రమబద్ధీకరించాలని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష లో పనిచేయుచున్న సి ఆర్ పి లు,ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు డేటా ఎంట్రీ ఆపరేటర్ లు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు ఇంకా కేజీబీవీ లలో పని చేయుచున్న టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది ని క్రమబద్ధీకరించాలని సీఎం కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి మండల టి పి టి ఎఫ్ మండల భాధ్యులు నారాయణ్ గౌడ్,సంతోష్ కుమార్,జిల్లా కార్యదర్శి ఇందుమతి,విచ్చేసి మద్దతు ప్రకటించారు.వారు మాట్లాడుతూ ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు తక్షణం ఎం టి ఎస్ వర్తింప చేయాలని,సమాన పనికి సమాన వేతనం లభించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు రవీందర్,హిరసింగ్,ఆంజనేయులు, గణేష్,మరియు మిగతా సీఆర్పీలు, కస్తూర్బా గాంధీ హాస్టల్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పబ్బ మహేష్ గుప్తా యువసేన ఆధ్వర్యంలో ఎస్సై మధుకర్ రెడ్డి కి ఘన సన్మానం



శివ్వంపేట నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన చల్ల మధుకర్ రెడ్డిని శివ్వంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు ఘనంగా శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, బాసంపల్లి రామా గౌడ్, దొడ్ల అశోక్, బాసంపల్లి సుదర్శన్ గౌడ్, పంబల సంతోష్, మీయ్యడి సింహం, బాసంపల్లి పోచ గౌడ్, పత్రల త్రినేష్ గౌడ్, ఖదీర్, స్వామి, భూమేష్, తదితరులు ఉన్నారు.

# నూతన ఎస్సై మధుకర్ రెడ్డిని కలిసిన శివంపేట మండల బీజేపీ నాయకులు



శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 30

శివ్వంపేట నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన చల్ల మధుకర్ రెడ్డిని శివ్వంపేట మండల బిజెపి నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, సీనియర్ నాయకులు కొండల్ రావ్, బజరంగీ అంజి, బొంది శ్రీనివాసు, ప్రదాన కార్యదర్శి సుదర్శన్, మండల ఉపాధ్యక్షులు వినోద్, బి జె వై ఎం మండల అధ్యక్షులు భాస్కర్, బూత్ అధ్యక్షులు అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మోమిన్ పెట్ నవంబర్ 30 (ప్రజాజ్యోతి )

మోమిన్ పెట్ మండలం నుండి మీటింగ్ విడియో కాన్ఫరెన్స్ ద్వారా మొమిన్ పేట్ మండల కేంద్రంలో రైతు వేదికలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అదేవిధంగా అగ్రికల్చర్ వారి సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో చైర్మన్ మహేందర్ అన్న గారికి వారు సన్మానించడం జరిగింది.

# సైన్స్ ఫెయిర్ లు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీస్తాయి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 (ప్రజాజ్యోతి)

131 - కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ పల్లవి స్కూల్ నందు నిర్వహించిన ఐక్యం సైన్స్ ఫెయిర్ ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ సైన్స్ ఫేర్ లు విద్యార్థుల్లోని సృజ నాత్మకతను వెలికి తీయడం తోపాటు అనుకున్నది సాధించగలమనే ఆత్మస్థైర్యాన్ని పెంపొంది స్తాయన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కెఎం.గౌరీష్, డైరెక్టర్ విద్యాదర్, ప్రిన్సిపల్స్ ధన లక్ష్మి, హరీష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని ఘనంగా సన్మానించిన

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పట్లోళ్ల మహేందర్ రెడ్డి**




బషీరాబాద్ నవంబర్ 30 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలానికి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ పి శంకర్ ని శనివారం రోజు పోలీస్ స్టేషన్ నందు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పట్లోళ్ల మహేందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మోహన్, పట్లోళ్ల రఘునాథ్ రెడ్డి (ఆర్మీ),మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాల్వా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని రకాలుగా పోలీస్ శాఖ వారికి సహకారం అందిస్తామని అన్నారు. ఎస్ఐ పి శంకర్ మాట్లాడుతూ చట్టాల పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమగ్ర సర్వే వివరాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**





తాండూర్, నవంబర్ 28 ప్రజా జ్యోతి :

జిల్లావ్యాప్తంగా చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే వివరాలను ఇంటింటికి వెళ్లి పూర్తి చేసిన సర్వే డేటా ఎంట్రీని వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సంబధిత అధికారులకు సూచించారు. శుక్రవారం రోజు తాండూర్ ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి డేటా ఎంట్రీ ప్రక్రియపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు డేటా ఎంట్రీ సమయంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. అనంతరం తాండూర్ లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ తో పాటు తాండూర్ ఎంపీడీవో విశ్వ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి , ఆర్ అండ్ బి ఏఈ శ్రావణ్ తదితరులు ఉన్నారు.